సంపుటం 12 సంచిక 255

రిజిస్టర్ నం. H 45 స్థాపితము 1948

గోలకొండపత్రిక

6-10-1959 హైదరాబాదు మంగళవారము

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

4 పేజీలు 7 నయాపైసలు

65 వ కాంగ్రెసు మహాసభా స్థలం

బెంగుళూరు, అక్టోబర్ 5: భారత జాతీయ కాంగ్రెసు 65 వ మహాసభ బెంగుళూరు నగరములోనే జరుగుతుంది. అసలు నగరం వెలువల హిందుస్థాన్ విమాన కర్మాగారం సమీపంలో సభలు జరపాలనుకున్నారు. కాని ఆ ప్రదేశం అనుకూలంకాదని ఇంజనీర్, ట్రాఫిక్ కంట్రోలు కష్టమ్సు పోలీసు అధికారులు చెప్పినమీదట మైసూరు పీ. సీ. సీ. కార్యవర్గం సమావేశమై మహాసభల్ని మహారాజా భవనాలకు చెందిన ఉద్యానవనపు మైదానాల్లో జరపడానికి నిశ్చయించారు.

పబ్లిక్ వర్క్సు శాఖలో మాత్రం మార్పురాలేదు!

పూనా, అక్టోబర్ 5: నేడు ప్రపంచమంతా మారుతున్నా భారత దేశంలోని పబ్లిక్ వర్క్సు శాఖ మాత్రం బ్రిటిష్ పాలనలోని పద్ధతినే నడుస్తున్నదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పూనా సేవాసదన్ సొసయిటీవద్ద ప్రసంగిస్తూ అన్నారు. కొత్త భవనాల నిర్మాణంపై పీ. డబ్ల్యు. డి. భావం గతంనుండీ వస్తున్న ప్రణాళికపైనే ఆధారపడి ఉంటుందని నెహ్రూ అన్నారు.

పాఠశాలలు, ఆసుపత్రులకు బాగా, తేలిక భవనాల్ని నిర్మించడం అవసరమంటూ శ్రీ నెహ్రూ అలా తెప్పారు.

ఇండియాలో విదేశీ పెట్టుబడుల సాధక సంస్థ ఏర్పాటు

పాకిస్తాన్ కొత్త రాజ్యాంగ చట్టం

రూపొందించడానికి కమీషను నియామకం

అక్టోబర్ 27 న జరుగుతుందట

లాహోర్, అక్టో 5

తాను అధికారాన్ని స్వీకరించిన తరువాత వచ్చే అక్టోబర్ 27 కు సంవత్సరం పూర్తవుతుంది గనుక పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ పాకిస్తాన్‌కు రాజ్యాంగాన్ని రూపొందించే కమీషన్‌ను ప్రకటిస్తాడని తెలుస్తున్నది.

పాకిస్తాన్ ప్రధాన న్యాయమూర్తి మునిర్ అధ్యక్షుడుగా ఉండగలడని. పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ అక్తర్ హుసేన్, తూర్పు పాకిస్తాన్ గవర్నర్ జాకీర్ హుసేన్, విదేశాంగ మంత్రి మంజూర్ కాదిర్, అంతరంగిక వ్యవహారాల మంత్రి షేక్, ఖాజాషాబుద్దీన్, చౌదరి మహ్మద్ అలీ, ఇస్మాయిల్ చంద్రగర్, ఎ. కె. బ్రోహీ కమీషన్‌లో సభ్యులుగా ఉండగలరని తెలుస్తున్నది.

చివరిన ఆల్లురి అనధికారులలో ముగ్గురు మాజీ ప్రధానులు, ఒకరు మాజీ వ్యాయమంత్రి.

ఇట్టి కమీషన్‌ను నియమిస్తానని జనరల్ అయూబ్ ఖాన్ అధికారానికి వస్తూ ప్రకటించాడు. ఆరు నెలలలో కమీషన్ తన పనిని ముగిస్తుందట. నూతన రాజ్యాంగం 1960 అక్టోబర్ 27 న అమలులోనికి వస్తుందని తెలుస్తున్నది-

భీమా కార్పొరేషన్ పనివారి సమ్మె

అక్టోబర్ 30 న జరప నిర్ణయం

నాగపూర్, అక్టోబర్ 5

తమ డిమాండ్లు అక్టోబర్ 24లోగా ఆమోదించబడకుంటే అక్టోబర్ 30 న లాంఛనప్రాయమైన సమ్మెచేసి నవంబర్ 11 నుండి కాలనిర్ణయంలేకుండా సమ్మె చేయాలని భారతభీమా కార్పొరేషన్ ఫీల్డ్‌వర్కర్ల జాతీయ ఫెడరేషన్ నిర్ణయించినది.

100 మంది డెలిగేట్లు యీ సమావేశంలో పాల్గొన్నారు.

స్త్రీవిద్యకు అధిక ప్రాధాన్యం యివ్వాలి

ఖరీదైన భవనాల నిర్మాణానికి ధనవ్యయం చేయరాదని ప్రధాని నెహ్రూ ఉద్బోధ

పూనా, అక్టోబర్ 5

నేడు దేశంలో జరుగుతున్న సాంఘిక విప్లవానికి అనుగుణంగా నడవాలంటే స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యం యివ్వాలని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

అన్ని వయస్సులలోని స్త్రీలకు విద్య, వృత్తి శిక్షణ యిచ్చే పూనా సేవాసదన్ సొసయిటీ వజ్రోత్సవసభలకు అధ్యక్షత వహిస్తూ శ్రీ నెహ్రూ బాలుడు విద్యావంతుడైతే తనకు మంచి ఉద్యోగాన్ని సంపాదించుకోగలడని, స్త్రీ విద్యను పొందితే ఆమె కుటుంబం మొత్తం అలవాట్లు, ఆలోచనలు మారగలవని అన్నారు.

ఖరీదైన భవనాల నిర్మాణంలో డబ్బును వ్యర్థం చేయక తెలివిగా, చౌకగా భవనాల్ని నిర్మించి ఉపాధ్యాయులు, విద్యార్థులపట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని నెహ్రూ అన్నారు. త్వరితగతిని విద్యావ్యాప్తి జరగాలన్నారు.

ఉత్తమ అధ్యాపకుల్ని ఆకర్షించడానికి డబ్బును ఖర్చు చేయాలి. అప్పుడే విద్యాప్రమాణం పెరుగుతుంది. భారతదేశంలో వర్షాకాలమినహా మిగిలిన సమయాలలో ఆరుబయట క్రీడలు నిర్వహించవచ్చును-

నెహ్రూలేఖపై చైనా మౌనం

పెకింగ్, అక్టోబర్ 5

చైనా - భారత సరిహద్దుపై చైనాప్రధాని చౌఎన్ లై లేఖకు భారతప్రధాని నెహ్రూ జవాబు గురించి చైనా పత్రికలు నేడు ఎట్టి వ్యాఖ్యా చేయలేదు.

ఆ లేఖపై వ్యాఖ్యానించడానికి చైనా విదేశాంగశాఖ ప్రతినిధి నిరాకరించారు.

[రాయిటర్]

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ

విదేశీ సంస్థలనుండి చెందర్లు

హైదరాబాద్, అక్టో 5

కొత్తగూడెంలో నెలకొల్పనుంచిన ఎరువుల ఫ్యాక్టరీ నందర్శంగా అమెరికా, ఇటలీ ఫ్రాన్స్, ఇంగ్లండ్, హాలెండ్, జపాన్, పశ్చిమ జర్మనీ బెల్జియంలలోని 26 ప్రముఖ సంస్థ నుండి చెందర్లు కోరబడినవని చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి పాయ్ అన్నారు.

చెందర్లను స్వీకరించడానికి ఆఖరు రోజు అక్టోబర్ 12 ఇంకవరకూ ఐదు అమెరికా, డచ్, ఇటలీ సంస్థలనుండి చెందర్లు స్వీకరించబడినవి.

కడప, చిత్తూరు జిల్లాలలో జామ పరిస్థితులు

కడప, చిత్తూరు జిల్లాలలో జామ పరిస్థితులపై రెవిన్యూబోర్డు ఐదవ సభ్యుడు శ్రీ ఎం-టి. రాజు రెవిన్యూ మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డికి ఒక నివేదికను సమర్పించారు-

"చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ కార్యవర్గ సమావేశము అక్టోబరు 2వ తేదీవాడు శ్రీమతి రామానుజయ్య గారి అధ్యక్షులవారి అధ్యక్షతన మెట్టుగడ్డ [నికి] [దాబాద్]లో సమావేశమై నవంబర్ మూడవ వారంలో సర్వసభ్య సమావేశము యేర్పాటు చేయుటకు నిశ్చయించబడినది."

ప్రగతికి నాల్గు మూల సూత్రాలు

భారతసేవక సమాజ్ శిక్షణ శిబిరంలో హోంమంత్రి శ్రీమందుముల ఉద్బోధ

గుంటూరు, అక్టోబరు 5

"ఏ సంస్థ అయినా ముందుకు పోవాలి అన్నా, దేశపురోగమనం జరగాలి అన్నా, నాలుగు ముఖ్యమైన మూలసూత్రాలు కావాలి అని సహాయం, సహకారం, సహనం, సదాచారం. సదాచారం అంటే నడవడి. ప్రవర్తన అని చెప్పుకోవచ్చు. సదాచారం నీతికి సంబంధించింది. అర్థికంగా ఎంత బాగుపడినా ఈ సదాచారం, ఈనీతి లేకపోతే నిష్ప్రయోజనం. మనభారత సేవక్ సమాజానికి ఇవి మూల స్థంభాలు. ఇవే పునాది రాళ్లు" అని భారత సేవక్ సమాజ్‌వారు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలోని వారిని ఉద్బోధిస్తూ ఆంధ్రప్రదేశ్ హోంశాఖా మాత్యులు శ్రీ మందుముల నరసింగరావు ఉద్ఘాటించారు.

పాలేటియ భారత్ సేవక్ సమాజ్ కన్వీనరు శ్రీ మేడూరి నాగేశ్వరరావు సభాధ్యక్షత వహించారు.

మంత్రి రు మాట్లాడుతూ ఇలా అన్నారు:

"శేయోరాజ్యాన్ని నిర్మించటంలో శక్తివంచన లేకుండా కృషి చేయటమే భారత్ సేవక్ సమాజ్ లక్ష్యం. పాలేటియ కన్వీనరు శ్రీ మేడూరి నాగేశ్వరరావు నాగార్జునసాగర్ కుడి వడ్డున కాలవవరకు పూనుకోవలసినట్లు తెలిసింది. చాలా సంతోషం. ప్రజాసహకారం తప్పక ఉంటుంది- ఇంజనీర్లు, పీ.డబ్ల్యు.డి. వారు వీరంతా సహకరిస్తున్నారు.

"మేము మా తెలంగాణా ప్రాంతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనిని రు. 14 కోట్ల విలువగలదిగా చేశాం. భారత్ సేవక్ సమాజం వారికి పని అప్పగిస్తే అది చక్కగా జరుగుతుందని, పైగా లాభదాయకంగా గూడా ఉంటుందని స్పష్టమైపోయింది మనకు రాజకీయాలతో పనిలేదు, లాభాలతో పనిలేదు. మనకు కావలసిందే అభివృద్ధి. ఈ అభివృద్ధి సాధనకై అన్ని రాజకీయ పక్షాలవారు కృషిచేయాలి- భిన్నాభిప్రాయాలంటూ ఉన్నా, అవి అభివృద్ధి సాధన విషయంలో అడ్డు రాకూడు అంకా ఏకం కావాలి".

"మన సమాజం ఇంకా అత్యధికంగా ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొని పనిచేయాలి. సాంఘికసంస్థల వారికి - రోటరీ, రెడ్‌క్రాస్ మొదలగునవి - ప్రాతినిధ్యం ఇవ్వాలి.

అధికారులనీ, అనధికారులనీ వేర్వేరు భావం తొలగిపోవాలి- అంకా కలిసి పనిచేయటం అలవరుచుకోవాలి. అప్పటికి గాని సర్వతోముఖమైన అభివృద్ధి అన్ని రంగాలలోనూ లభ్యం గాదు.

"ఈనాడు మనంమనసంప్రదాయాలను విస్మరించాం. సత్యం, ప్రేమ, అహింస - ఈ మూడు సాంప్రదాయ లక్షణాలు కాని ఈనాడు ఈ సాంప్రదాయం నశించింది. అంకా వ్యతిరేకంగానే జరుగుచున్నది. అంకా శక్తి వ్యాపారంగా తయారైంది- జీవితమే శక్తి వ్యవహారం అయింది- అదే ఈ వాడు పట్టిన దురవస్థ- తత్కారణము ఒకరికి మరొకరు సహాయం చేసికోవటం గాని, చేతులు, చేతులు కలిపి పని చేయటం గాని, ఒకరికొట్ల ఒకరికి సహనం గాని, ఇంతెందుకు సత్ప్రవర్తన, సదాచారంగాని కనిపించడము లేదు- ఇది తీరని ప్రమాదం. ఇది తొలగిపోవటానికి కృషి చేయాలి. మన భారత్ సేవక్ సమాజంలో సదాచార పరులు ఉండాలి- దేనికైనా అలాంటివారే కావాలి- మన సమాజంలో అత్యధిక సంఖ్యాకులు లేరే అని బాధపడ నవసరం లేదు- సదాచార సంపన్నులు, నీతి నిజాయితీపరులు కొద్దిమందయినా చాలు".

అనంతరం సభాధ్యక్షత వహించిన శ్రీ మేడూరి నాగేశ్వరరావు ఎం-ఎల్-ఏ- మాట్లాడుతూ ఈ వాడు నికాల్సయిన ప్రజా సేవ చేసేవారు అవసరం కావాలని. సాంఘికసేవచేసే వారికి గౌరవ మర్యాదలు లభ్యము గావాలని, అవి లభించేటట్లుగా భారత్ సేవక్ సమాజ్ కృషిచేయాలని చెప్తుందని అన్నారు-

అనంతరం జిల్లా కన్వీనరు శ్రీ చేబ్రోలు హనుమయ్య వందన సమర్పణతో సభ ముగిసింది- శ్రీ చేబ్రోలు హనుమయ్య తేనీటివిందు గావించారు-

ఈ భారత్ సేవక్ సమాజము వారు 4 రోజుల పాటు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు గావించారు-

డాక్టరు టి- రామారావు ప్రాంతీయ శిక్షణ శిబిర సంఘ అధ్యక్షులు మొదటిరోజు సభాధ్యక్షతవహించారు. శ్రీ బి. గోవిందరావు జండా ఎగురవేశారు- శ్రీ వి- సుబ్బారావు శిబిరాన్ని ప్రారంభించారు- శ్రీయుతులు జి- హనుమంతరావు, ఉపాధ్యాయుల సోమేశ్వరం, కె- గోపాలరావు, ఎం- వి- భాస్కర రావు, గురురాజారావు పదకె, ఎన్- శోభనాద్రి, వి- ఎల్- సుందరరావు ప్రభృతులు ఉపన్యసించటం, చర్చలలో పాల్గొనటం జరిగింది-

ఈ సభలన్నీ "చేబ్రోలు బదర్సు" పొగాకు కంపెనీ భవనాల్లో జరిగినవి-

కాపిటలిస్టులు, మాజీ పాలకుల పార్టీ

స్వతంత్ర పార్టీ కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా పనిచేయతగినది కాదని శ్రీమతి కృపలానీ

రాయపూర్, అక్టోబర్ 5

ప్రజావసరాల్ని, కాంగ్రెస్‌వాదుల కష్టనష్టాలల్ని ప్రభుత్వ విభాగం చేపట్టి ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి అనువుగా కాంగ్రెసులోని సంస్థా విభాగం, పార్లమెంటరీ విభాగాల మధ్య పన్నిహిత సహకార సహయోగాలను సాధించాలని ఎ- ఐ- సి- సి- ఆలోచిస్తున్నదని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిని శ్రీమతి సుచేతా కృపలానీ అన్నారు. ఈ ఉద్దేశంతోనే రాష్ట్రాల స్థాయిలో పనిచేస్తున్న సహయోగ సంఘాలు విజయం పొందలేదని ఆమె తెలిపారు:

మధ్యప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాల్ని పర్యవేక్షించి శ్రీమతి కృపలానీ కాంగ్రెసుకు ప్రజాభిమానం ప్రజాబలం ఎంతో ఉండగా కాంగ్రెసు వాదులేతమలో తాముకీములాడుకోవడం విచారకరమన్నారు. అయితే కాంగ్రెసులో సమగ్రతకు సమైక్యతకు ఎంత కృషి అయినా జరపాలనీ ఎక్కడైనా సరే అవసరమైతే క్రమశిక్షణ చర్యలు గైకొంటామనీ ఆమె తెలిపారు.

ఇటీవల జబల్పూరు, బిలాస్పూర్‌లో కాంగ్రెసు వాదులు కొందరు సంస్థాగత ఎన్నికలకు చెందిన తమ డిమాండ్లనుగూర్చి నిరశన దీక్షలు పట్టడం ప్రస్తావించి ఇది మహాత్ముడు చూపిన పథానాన్ని దుర్వినియోగ పరచడమేననీ ఇదికేవలం క్రమశిక్షణారాహిత్యంగా పరిగణింపబడి వారిపైచర్యలు తీసుకొనే విషయం ఆలోచింపబడుతున్నదనీ శ్రీమతి కృపలానీఅన్నారు.

కాంగ్రెసు ఆర్థిక కార్యక్రమమే శరణ్యం

శ్రీమతి కృపలానీ నిన్న రాయపూర్ మున్సిపల్ కౌన్సిల్ స్వాగత పత్రానికి జవాబిస్తూ దేశాన్ని ఆర్థికంగా ఉన్నతికి తేవడానికి కాంగ్రెసు నిర్వహించే సామ్యవాద విధానమే శరణ్యమనీ స్వతంత్రపార్టీవారికా పిటలిస్టు దృక్పథంగాని కమ్యూనిస్టులజాతి వ్యతిరేక విధానంగాని దేశాన్ని నియంతృత్వానికి లోబడ చేస్తాయనీ అన్నారు.

స్వతంత్రపార్టీ అంకా అసంతృప్తివాదులకూటమి- వారిలో కాపిటలిస్టులు, మాజీ సంస్థానాధిపతులూ ఉన్నారు- వీరికి కాంగ్రెసు అనుసరించే సోషలిస్టు కార్యక్రమం అంచేగిట్టదు- ఇకపోతే కమ్యూనిస్టులు యీదేశానికి ఎంతవరకు విశ్వాసపాత్రంగా ఉంటారో అనేది సందేహమే. కాబట్టి కాంగ్రెసు కాకపోతే ప్రత్యామ్నాయ పార్టీలుగా వీటిని గ్రహించేవీలులేదు-అని శ్రీమతి కృపలానీ తెలిపారు-

బొంబాయి భవిష్యత్తుపై తేదీ నిర్ణయం లేదు

కాంగ్రెసుఅధ్యక్షురాలి ప్రస్తావన

న్యూఢిల్లీ, అక్టో 5: బొంబాయి రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడానికి ఒకగడువుగానీ లేదా 9మంది సభ్యుల ఉపసంఘం సమావేశానికి తేదీనిర్ణయం గానివీమీ లేదని నేడు కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ ఒకలేఖరికి జవాబుగా చెప్పారు-

అక్టోబరు 10 నుండి శ్రీమతి ఇందిరా గాంధి మహారాష్ట్ర ప్రాంతములో ఐదు దినాలు పర్యటిస్తారు- బొంబాయి సమస్యపై యీ సందర్భముగా ఆమె అక్కడి ప్రజాభిప్రాయాన్ని సేకరించగలరు-

టి.సి.ఎం. తో కేంద్ర ప్రభుత్వ ఒడంబడిక

న్యూఢిల్లీ, అక్టో 5

భారతదేశ పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం విదేశాలను డిప్రయివేటు పెట్టుబడుల్ని సాధించేందుకుగాను ఒక పెట్టుబడుల సాధక కేంద్రం ఏర్పాటునకై అమెరికా సాంకేతిక సహకార మిషన్‌తో భారత ప్రభుత్వము నేడొక ఒడంబడిక కుదుర్చుకుంది. పెట్టుబడుల సాధకసంస్థ స్థాపనకై 57 వేల రూపాయల్ని మిషన్ నుండి భారత ప్రభుత్వానికి లభిస్తాయి.

ఈ ఒడంబడికమీద భారత ప్రభుత్వం తరపున ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్- సి- సేన్, టి- సి- ఎం- తరపున దాని డైరెక్టరు హాల్బర్టుహాస్టన్‌లు సంతకాలుంచారు.

ఈ ఒడంబడిక ప్రకారం భారత ప్రభుత్వంతోను, టి- సి- ఎం- తోను, పెట్టుబడుల సాధక కేంద్రం పాలక వర్గంతోను సమాలోచించేందుకు విదేశీ పెట్టుబడుల సాధక నిపుణుడు ఒకరు వస్తారు- ఆతని జీతభత్యాలన్నీ టి సి. ఎం- ఇచ్చిన 57 వేల గ్రాంటు నుండి భరించబడుతాయి. ఈ నిర్వహణకు, సంస్థ నిర్మాణానికి అవసరమైన అంశాల వా నిపుణుడు సిఫార్సు చేస్తాడు.

ఈ పెట్టుబడుల సాధక స్వతంత్రంగా ప్రయివేటు హోదాలో ప్రభుత్వ మద్దతుకలిగి లాభాలాశించని సంస్థగా పనిచేస్తుంది- దీనిద్వారా విదేశీ పెట్టుబడుల్ని వీలైనంతవరకు సాధించాలని కేంద్రం భావిస్తున్నది- ఈసంస్థ పాలక వర్గంలోని సభ్యులు బొంబాయిలోని భారత పారిశ్రామిక పరపతి - పెట్టుబడుల కార్పొరేషన్ డైరెక్టర్లబోర్డు సభ్యులై ఉంటారు-

ఈసంస్థ సక్రమంగా అభివృద్ధి పొందితే దీనిద్వారా విదేశీపెట్టుబడుల్ని ఆకర్షించి పరిశ్రమలు స్థాపించేందుకు అవసరమైన విభిన్న సాంకేతిక సౌకర్యాలను, విదేశీ దేశీయ ప్రయివేటు పెట్టుబడి దారులకు సలహాలను సమన్వయపరిచి కృషి చేయగలదు-

గజపతిరావు కేసు విచారణ ప్రారంభం

విజయవాడ, అక్టో 5

తనభార్య కమలమ్మను హత్యచేసినందుకుగాను విచారించబడుచున్న ముద్దాయి బొండాడ గజపతిరావు నాయుడు కేసు 3 వ తేదీన విచారణకు స్థానిక జ్యుడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ పీ-ఎల్-వెంకటసుబ్బయ్య ఎదుట విచారణకు రాగా ప్రాసిక్యూషన్ తర

6 కాలం చూడుడు

రాజకీయ ఆర్థిక రంగాల్లో ఇండియాది సొంతవిధానం

పూనానగరంలో ప్రధాని స్పష్టీకరణ

పూనా, అక్టోబర్ 5

"ప్రపంచంలో ఎక్కడ చూసినా అధికార కేంద్రీకరణకు తాపత్రయం కనిపిస్తున్న యీ రోజులలో భారత ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలపాలు బాధ్యతలన్నీ గ్రామ పంచాయతులకు ఆర్థిక రంగంలో సహకార సంఘాలకు అప్పగించి వికేంద్రీకరణ ద్వారా భవిష్యత్తుకు గట్టి రాజకీయ ఆర్థికపునాదుల్ని ఏర్పరచడానికి ప్రయత్నిస్తున్నది. ఇది కాపిటలిజాన్నిగాని, కమ్యూనిజాన్నిగాని అనుకరించకుండా మనదేశ కాలపరిస్థితులకు అనుగుణంగా ఏర్పరచుకున్న సొంతవిధానం" అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ జరుగుతుంది హోజరయినబహిరంగ సభలో ప్రకటించారు.

మునుపటిరోజుల్లో ప్రతికసర్క్యులేషన్‌కన్న సంపాదకుని వ్యక్తిత్వం ప్రధానంగా ఉండేదికాని యీనాడు సంపాదకుడు ఒకపెట్టుబడిదారు క్రింద ఉద్యోగిగా మాత్రం పనికి వస్తున్నాడని నెహ్రూ ప్రస్తావించారు. ప్రభుత్వం పత్రికలు వాసేఅభిప్రాయాలతో ఏకీభవించకపోయినా పత్రికలు సద్విమర్శను చేయడం మానవసరంలేదన్నారు.

చైనాతో యుద్ధంరాదు

చైనాతో యుద్ధం సంభవించదనీ అయినా మనం ఎల్లప్పుడూ అప్రమత్తతతో సమైక్యంగా ఉండాలని సరిహద్దు వివాదం మనకు పాఠం నేర్పిందనీ శ్రీ నెహ్రూ పూనా మున్సిపల్ కార్పొరేషన్ పౌరసన్మాన సభలో ప్రసంగిస్తూ అన్నారు-

మనలో మనకు కొద్దిపాటి భేదాభిప్రాయాలున్నా పెద్దసమస్యలు వస్తే ఏకంగా నిలవాలి-లేకుంటే యీఅనైక్యత మరో దేశపుదాడికి స్వాగత మవుతుందనీ నెహ్రూ హెచ్చరించారు- అప్రమత్తత అంటే సైనిక సంబంధమాత్రమే కాకుండా సైన్యానికి బలమిచ్చే ప్రజాసమైక్యత అని ఆయనవివరించారు- చైనా క్లెయిముల్ని తాను ఏమాత్రంఅంగీకరించడం లేదన్నారు-

రెండుజిల్లాలకు జాయింట్ కలక్టర్ల నియామకం

ప్రయోగం విజయవంతం అయితే మిగిలిన జిల్లాలకు కూడా విస్తరణ

హైదరాబాద్, అక్టోబరు 5

కర్నూలు, మహబూబ్ నగరం జిల్లాలలో ప్రయోగచర్యగా జాయింట్ కలక్టర్లను నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది

ప్లానింగ్ అభివృద్ధి పనులకు ఇన్‌ఛార్జిగా ఉండే కలక్టర్ పనుల్ని జాయింట్ కలక్టర్ కూడా నిర్వహిస్తారు. ఇద్దరి మధ్యా వివాదము తలెత్తితే రెవిన్యూబోర్డుపరిష్కరిస్తుంది.

ఈ ప్రయోగము జయప్రదంగా, సంతృప్తికరంగాఉంటేయీపథకంయితరజిల్లాలకుకూడావిస్తరించబడుతుంది.

వరంగల్ సబ్‌కలక్టర్ శ్రీ వి. కెథార్ కర్నూలు జాయింటు కలక్టరుగా, మెదక్ సబ్‌కలక్టర్ శ్రీఅన్సారీ మహబూబ్‌నగరం జాయింటు కలక్టరుగా నియమించబడినారు.

కలక్టర్లు పూర్తిగా అభివృద్ధి కార్యకలాపాలలోనే తన సమయాన్ని వినియోగించడానికి అవకాశం కల్పించే నిమిత్తం మామూలు బాధ్యతల నిర్వహణకు యీ జాయింట్ కలక్టర్లు ఉద్దేశించబడినారు.

నేడు సమావేశమైన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం రాష్ట్రంలో జాయింటు కలక్టర్లను నియమించాలనే నిర్ణయాన్ని గైకొన్నదని చీఫ్ సెక్రటరీ శ్రీ పాయ్ విలేఖరులకు చెప్పారు.

రిజర్వు బ్యాంక్‌నుండి విజయవాడలోని ఆంధ్ర రాష్ట్ర సహకారబ్యాంక్ రు. 150 లక్షల్ని తీసుకోడానికి గ్యారంటీ యివ్వాలనికూడ మంత్రివర్గం నిర్ణయించినది.

స్టేట్ బ్యాంక్ నుండి ఆంధ్రసహకార కేంద్రల్యాండ్ మార్గేజి బ్యాంక్ తీసుకొనే రు 50 లక్షలకుకూడగ్యారంటీ ఉండాలని మంత్రివర్గం నిర్ణయించినది.

మద్రాసు ఎస్టేట్ల రద్దు చట్టానికి, మద్రాసు ఎస్టేట్ల అద్దె తగ్గింపు చట్టానికి వచ్చే శాసనసభా సమావేశంలో సవరణల్ని తేవాలికూడ మంత్రివర్గం నిర్ణయించినట్లు చీఫ్ సెక్రటరీఅన్నారు ఈ చట్టాల్నివల్లగొండ, వరంగల్ జిల్లాలలోని పూర్వ పరగణాలకు విస్తరింపజేయడానికి యీసవరణలు ఉద్దేశించబడ్డాయి-

పంజాబ్ కాంగ్రెసులోని విభేదాలు

భిన్నవాదుల్ని అధిష్ఠానవర్గం మందలించ గలదట

న్యూఢిల్లీ, అక్టోబర్

అంతర్గత కలహాలు, బహిరంగ ప్రచారాలతో పరిస్థితిని విషతుల్యం చేయవలదని కాంగ్రెసు అధిష్ఠానవర్గం పంజాబ్ కాంగ్రెసు భిన్నవాదుల్ని కోరగలదని తెలుస్తున్నది.

భిన్నవాదులు ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్‌పై తిరిగి వ్యక్తిగత ప్రచారం ప్రారంభించడంతో అధిష్ఠానవర్గం అలా సూచించ వలసి వచ్చింది. గతవారం భిన్నవాదులు 15 మంది సభ్యులతో ఒక సమావేశాన్ని నెలకొల్పుకొని అక్టోబర్ 14న లూధియానాలో కన్వెన్షన్ నుపర్పాటు చేస్తున్నారు- ఆకన్వెన్షన్ ప్రతిపాదనను తాను ఆమోదించడం లేదని కాంగ్రెసుఅధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ నేడు విలేఖరులతో అన్నారు

రూ. 50/- బహుమతి

పై ఫొటోలోగల వ్యక్తి.

పేరు పెద్దుపూర్ణ చంద్రశేఖరరావు, వయస్సు సుమారు 17 సం॥ ఎత్తు సుమారు 5 అ. 8 అం. ఎర్రగా నుండును. 30-9-59 వ తేదీ నుండి కనబడుటలేదు. ఈ దిగువ అడ్రసుకు అప్పజెప్పిన వారికి రూ. 50/ లు బహుమతి యివ్వబడును

అడ్రసు:

శ్రీ దుర్గా విలాస్

ఫోన్: 4618

అబిడ్‌రోడ్, హైదరాబాద్.

ESTD:1914 PHONE:4907.
FOR LATEST DESIGNS SAREES-
Visit & GENTS MATERIAL
N.NARSIMLU
SILK & HANDLOOM CLOTH Merchant
SULTANBAZAR, HYDERABAD-A.P.
నేలకంఠం సర్సములు
సిల్కు మరియు హ్యాండ్‌లూం కాటన్ మర్చంట్
సుల్తాన్‌బజారు, హైదరాబాదు-ఆంధ్ర

దసరాకొరకు

ప్రత్యేక నూతనస్టాకు వచ్చినది.

ఎర్రగుంటలో ఉల్లి పాయల పరిశోధన కేంద్రం

హైదరాబాద్, సెప్టెం 24

మేలు రకపు ఉల్లిపాయల ఉత్పత్తికి అనువయిన విత్తనాలను తయారు చేయడానికి పరిశోధనలు జరిపే నిమిత్తం కడపజిల్లా ఎర్రగుంటలో ఒక ఉల్లిపాయల పరిశోధన కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ కేంద్రాన్ని 1959-60 లో నిర్వహించేందుకై 0.08 లక్షల ద్రవ్యం కేటాయించబడింది.

ఉల్లిపంట భారతదేశంలో లక్షన్నర ఎకరాలలో పండించబడుతున్నది. ఆంధ్రలోనే దాదాపు 25 వేల ఎకరాలు ఉల్లిపంటకింద ఉన్నాయి.

సంద్యాలలోఉన్న పరిశోధనకేంద్రమును అభివృద్ధి పరచి ప్రతి, నూనెగింజలకు చెందిన ప్రాథమిక పరిశోధనలు పరిశీలనలకు అనువుగా మార్చాలన్న మరోపథకాన్ని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నది. కోయంబత్తూరులో ఉన్న ప్రతిబ్రీడింగ్ స్టేషన్ స్థాయికి ఈ సంద్యాల పరిశోధనా కేంద్రాన్ని తేవాలని తలపెట్టబడుతున్నది. ఈ పరిశోధనా కేంద్రావసరాలనిమిత్తం 1958-57 లో 0.170 లక్షలు. ఉద్యోగుల భవనముల కోసం 57-58 లో 0.43 లక్షలు కేటాయించబడినట్లు తెలుప బడింది. ఈయేడాది 0.48 లక్షలు కేటాయించబడింది.

—...

వీలుంటే వచ్చేయేడు లలితకళా ఎకాడమీ

హైదరాబాద్, సెప్టెం 24

వీలుంటే వచ్చేయేడాది లలితకళా ఎకాడమీని స్థాపించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించిందని నిన్న విలేఖరుల గోష్ఠిలో విద్యామంత్రి శ్రీ ఎస్.బి.పి. పట్టాభి రామారావు ప్రకటించారు.

రాష్ట్రంలో సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీలు పని చేస్తున్నాయి.

నగరంలో థియేటర్ నిర్మాణానికి గాను సంగీత నాటక అకాడమీ ఏవిధమైన ప్రతిపాదనగాని తేలేదని అటువంటి ప్రతిపాదనవస్తే ప్రభుత్వంతప్పక సాయపడుతుందని విద్యామంత్రి అన్నారు

ప్రభుత్వం సాహిత్య అకాడమికి 50 వేలు, సంగీత నాటక అకాడమికి 85 వేలు ధనం సమకూర్చింది.

విజయవంతమైన 12 వ వారం

బాంబె ఫిల్మ్స్ వారి

యహూది

తా॥ సోహరాబ్ మోడి, నిగార్ దిలీప్‌కుమార్, మీనాకుమారి

నిర్మాత: సావక్ బి. వాచ.
దర్శకత్వం: బిమల్ రాయ్.
సంగీతం: శంకర్ జైకిషన్.

రాయల్
హైదరాబాద్.
నేడు మాత్రమే
చిత్రా
నికింద్రాబాద్.
(శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.
(Trupxi)

విళంబి సం॥ భాద్రపద శుక్ల త్రయోదశి
రా 11-25 కి పుష్య ఉ. 6-57
బ. ప. 2-51 నుం: 4-35 వరకు
(శాలివాహన శకము: 3-7-1880)
1958 సెప్టెంబర్ 25 గురువారము

సత్యావశ్యకత

"భారతీయ సమాజము అతిప్రాచీనమైనది. ఇక్కడివారు తమ తమ అపూర్వానుభూతులతో అన్నిటికంటె గొప్ప గుణము సత్యమని నిరూపించారు. ఒకరి మనోగత భావాలను మరొకరు గ్రహించుటకును, విశ్వవ్యాపిత ధర్మగ్రహణ పారీణతకును సత్యము అత్యావశ్యకమని చాటి చెప్పారు."

వి. బా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 సెప్టెంబర్ 25
గురువారము

ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక

ఐక్యరాజ్యసమితికి అనుబంధముగా స్థాపితమైవెనుకబడిన దేశాల అభివృద్ధికొరకు కృషిజేయుచున్న సంస్థలలో ప్రపంచఆరోగ్య సంస్థను, విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థను ప్రత్యేకముగా పేర్కొనవలసియున్నవి. ఈ రెండుసంస్థలు ఆసియాదేశాల అభివృద్ధిపట్ల శ్రద్ధ వహించుచున్నవి. ఈ వారము ప్రపంచఆరోగ్యసంస్థ వార్షిక నివేదిక ప్రకటితమైనది. ఈ నివేదికలో యీ సంస్థ ఆగ్నేయాసియా దేశాలైన అఫ్ఘనిస్తాన్, బర్మా, సిలోన్, ఇండియా, ఇండోనీసియా, నేపాలు, తాయిలాండ్ మొదలైన దేశాలలోప్రజల ఆరోగ్యాభివృద్ధికొరకుచేసినకృషి సమీక్షించబడినది.

మనదేశములో ప్రపంచఆరోగ్యసంస్థ నిర్మాణాత్మకముగా గావించినకృషిప్రశంసనీయమైనది. ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరమైన హైదరాబాదులో ఒక క్షయనివారణ కేంద్రమును యీ సంస్థ నెలకొల్పినది. బీహారులో కొన్ని మాతాశిశు వైద్యకేంద్రాలు, కేరళలో కొన్నిమంత్రసాని శిక్షణాలయాలు, మద్రాసు విశ్వవిద్యాలయములో ప్రజారోగ్య శిక్షణకేంద్రము, క్రొత్త ఢిల్లీలో మంత్రసానులకు శిక్షణనిచ్చు పాఠశాల, బొంబాయి, సౌరాష్ట్రములలో కొన్ని ప్రాథమిక వైద్యకేంద్రాలు యీసంస్థ యాజమాన్యమున నెలకొల్పబడి పనిజేయుచున్నవి. ఈ సంస్థ మన దేశములో గావించినకృషిప్రశంసనీయమైనది. ఇందుకు ప్రపంచ ఆరోగ్యసంస్థ సర్వవిధాల అభినందించదగియున్నది.

ఈ ఆరోగ్యసంస్థ తన కార్యక్రమాలను అమలు చేయుటలో ఎదుర్కొనుచున్న ఇబ్బందులు కొన్నియీ నివేదికలో పేర్కొనబడినవి. ఈ సంస్థ కృషిచేత లాభము పొందుచున్న దేశాలు యీ ఇబ్బందులను గమనించి, వీనిని తొలగించి, సంస్థకృషికిసర్వవిధాల సహకరించవలసిన ఆవశ్యకత కలదు. ప్రత్యేకించి భారతదేశ కేంద్రరాష్ట్ర ప్రభుత్వములు యీ విషయమై తగురీతిగా వ్యవహరించవలసి యుండును. ఈ సంస్థ నివేదికలో పేర్కొనబడిన ఒక అంశము ప్రకారము మన ఆరోగ్యశాఖలు మరియు ఆర్థిక శాఖలు ప్రతిబంధకాలను కల్పించుట జరుగుచున్నదని తెలియుచున్నది. భారతదేశములోని ఆరోగ్యశాఖలు, ఆర్థికశాఖలు, యీ సంగతి గమనించి, ప్రపంచ ఆరోగ్యసంస్థకృషికి యేవిధమైన ప్రతిబంధకాలు కలుగని రీతిగా గట్టియేర్పాటులు గావించవలసి యుండును. మన దేశములోని పరిపాలనాశాఖల యందలి రెడ్ టేప్ మొదలైన విధానాల వలన కలుగుచున్న ఇబ్బందులు మనకు దైనందిన అనుభవములో బాగుగా తెలిసియే యున్నవి. నిర్మాణాత్మక కార్యక్రమాల ప్రగతికి యీ ఇబ్బందుల వలన కలుగుహానినిగూర్చి రంగములో పనిజేయు కార్యకర్తలకు బాగుగా తెలిసియేయున్నది. అందుచేత యీవిషయమై తగిన యేర్పాటులు గావించబడుట మిక్కిలి అవసరము. సుశిక్షితులైన వైద్యులు దొరకకపోవుట మరొక కఠినసమస్యగానున్నదని యీ నివేదికలో పేర్కొనబడినది. ఇందువలన మన దేశములో వైద్యవిద్యావ్యాప్తి అత్యధికముగా జరుగవలసిన ఆవశ్యకత గోచరించుచున్నది. ఇందుకు కావలసిన సౌకర్యాలను సమకూర్చవలసిన బాధ్యత మనప్రభుత్వాలమీద కలదు. ప్రపంచఆరోగ్యసంస్థసమకూర్చిన సౌకర్యాలు స్థానికమైన పోషణ లేనందున కృశించిపోయిన పని యీ సందర్భమున పేర్కొనబడినది. అనగా ఆ ప్రాంతప్రభుత్వాలు యీవిషయమై తగినశ్రద్ధవహించలేదన్న మాట. మొత్తముమీద ప్రపంచ ఆరోగ్యసంస్థ నిర్మించిన శిక్షణాలయాలు, చికిత్సాకేంద్రాలు సక్రమముగా నిర్వహింపబడి ప్రజలకు ఉపయుక్తముగా కృషి చేయునట్లు చూడవలసినబాధ్యత ఆ ప్రాంత ప్రభుత్వాల మీద కలదు.

ఈ నివేదికలో ఆగ్నేయాసియాప్రాంతము నందలి గ్రామాలకు ఇతోధిక వైద్య సౌకర్యాలు కల్పించవలసిన ఆవశ్యకత ఉద్ఘాటించబడినది. భారతదేశములోని వేలసంఖ్యగల గ్రామాలకు తగిన వైద్య సౌకర్యాలు లేవు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని తెలంగాణజిల్లాలు ఇందుకుమంచి నిదర్శనముగానున్నవి. అనేక గ్రామాలలో సకాలమునకు ఔషధము యీయగలవైద్యులు లేరు. ఈ గ్రామాలకు కావలసిన వైద్యసౌకర్యాలను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వముమీద కలదు. ప్రపంచ ఆరోగ్యసంస్థ చేసిన హెచ్చరికను గమనించి, ప్రభుత్వము తన కర్తవ్యమును నిర్వహించ గలదని ఆశించుచున్నాము.

...—

తాజ్‌గాజు ఫ్యాక్టరీని తిరిగి తెరవాలి

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థన

హైదరాబాదు, సెప్టెం 24

పడవవార్డుక మ్యూనిస్టుపార్టీ సమావేశం ఎల్లారెడ్డిగూడలో జరిగింది తాజ్‌గాజు ఫ్యాక్టరీని తిరిగి తెరవడానికి తగుచర్యల్ని గైకొన వలసింది. గా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం చేయబడింది. ఆ ప్రదేశపు రంగంలో కూడ హనుమంతరావు కమిటి నివేదిక అమలు జరిగేటట్లు చూడాలని మరోతీర్మానంలో కోరబడింది.

బొంబాయిలోని అమెరికన్ మహిళామండలి తయారు చేసిన బొమ్మల పుస్తకాన్ని నగరంలో ఒక ఆస్పత్రిలో ఉన్న బాలరోగికి ఒక స్త్రీ రాలు చూపిస్తున్నది.

అమెరికన్ మహిళామండలి సభ్యురాండ్రు అప్పుడప్పుడు చిన్నారి పాపలను చూస్తూఉంటారు. బొంబాయిలోని ఒక అనాథాశ్రమం [సెయింట్ ఆంథోనీస్ హోమ్]ను వారు ఇటీవల సందర్శించినప్పటి దృశ్యం ఇది

ధర్మనిధి సేకరణకోసం సభ్యురాండ్రు ప్రదర్శనలు ఇస్తూఉంటారు "టెలిడిస్క్‌వర్స్ అమెరికా" అనే ప్రదర్శనలో వివిధ దేశాల దుస్తులు ధరించిన అమెరికన్ మహిళలు.

గృహ నిర్వహణకు అనువగు స్త్రీవిద్య, కృషి

ఆళ్లగడ్డ, చాగలమర్రి సభలలో కుమారి జమునాబాయి ఉద్బోధ

ఆళ్ళగడ్డ, సెప్టెం 24

"భారతదేశంలోని స్త్రీల సదుపాయాలకోసం ప్రత్యేకంగా స్త్రీసంక్షేమ శాఖలద్వారా పంచవర్ష ప్రణాళికల్లో కొన్ని కోట్లరూపాయలను ఖర్చుచేసి విద్యా, వైద్య, వైజ్ఞానిక రంగాలలో అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కృషిచేస్తున్నది" అని మొన్నటిరోజున ఆంధ్రప్రదేశ్ స్త్రీజనాభ్యుదయశాఖాధికారిణి కుమారి జమునాబాయి వక్కాణించారు.

ఈ సమావేశానికి మాజీ శాసన సభ్యులు డాక్టరు యం. జె. శ్యాముల్ అధ్యక్షత వహించారు. కుమారి జమునాబాయిగారి వెంట కర్నూలు జిల్లా అధికారిణి శ్రీమతి శేషు రంగమ్మ కూడా వచ్చారు.

బాలికల వందనం స్వీకరించిన తరువాత స్త్రీజనాభ్యుదయశాఖాధికారిణి జాతీయ జండాను ఎగురవేశారు. వస్త్ర ప్రదర్శనశాలను ప్రారంభించారు.

మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి యం. సుశీలమ్మ స్వాగతం పలికింది

తర్వాత కుమారి జమునాబాయి స్త్రీజనాభ్యుదయశాఖను గురించి వివరించింది.

అనంతరం స్త్రీసంక్షేమశాఖను, దాని పుట్టుపూర్వోత్తరాలు, యింకా తదితర ముఖ్య విషయాలను శ్రీమతి శేషు శ్రీరంగం చెప్పారు.

ఈ సందర్భములో సాయింత్రము పంచాయతీబోర్డు ఆవరణలో బహిరంగసభ జరిగింది.

ఆ సభకు శ్రీమతి ఆర్.కె. అనంతలక్ష్మి అధ్యక్షత వహించారు. స్త్రీలు వినోద విలాస విహారాల్లో పురుషులతో పోటీ పడకూడదని ఆర్థిక సమానత్వంకోసం కుటీర పరిశ్రమలు లఘు పరిశ్రమల ద్వారా స్వయంసమృద్ధతా సాధనకు పోటీపడాలనీ ఆమె ఉద్బోధించారు.

"ఈనాడు నేర్చుకుంటున్న విద్య కేవలము డిగ్రీలకోసమేగానీ కుటుంబాని కుపయోగపడే విషయము, విజ్ఞానము కలదికాదు. ఈవిద్య గుమాస్తా ఉద్యోగమువరకే పనికి వస్తుంది. కాబట్టి స్త్రీలకు ముఖ్యంగా గృహాలకు పనికివచ్చే విద్య నేర్పాలి అని ఆమె కోరారు.

స్త్రీ జనాభ్యుదయ శాఖాధికారిణి కుమారి జమునాబాయి పువన్యసిస్తూ నిర్మాణాత్మక కృషి ప్రాధాన్యాన్ని వివరించారు.

అనాథ స్త్రీలకు శరణాలయాలు పెట్టి ఉద్యోగాలద్వారాను, పేద బాలికలకు గ్రామసేవికల ఉద్యోగాన్ని, యింకా తదితర ఏర్పాట్లు ప్రభుత్వము చేస్తున్నది. రాష్ట్రపతి సతీమణి ఆధ్వర్యాన భారతీయ గ్రామీణ మహిళా మండలి ఏర్పాటైంది. మన రాష్ట్రానికి గవర్నరు సతి శ్రీమతి లలితా సచార్ దాన్ని నిర్వహిస్తూన్నారు కాబట్టి మహిళలు ఐకమత్యంతో కలసి చేతివృత్తులను నేర్చుకొని దేశ సౌభాగ్యానికి కృషి చేయాలి" అని ఆమె పేర్కొన్నారు.

ప్రారంభంలో మహిళా మండలి తరపున స్వాగతపత్రము, వార్షిక నివేదిక సమర్పించారు.

తదుపరి శ్రీయుతులు యం.జె. శ్యాముల్, శాసనసభ్యులు శ్రీ సి.పి. తిమ్మారెడ్డి యింకా తదితరులుకూడా ఉపన్యసించారు.

అనంతరం బాలికలచే "నిరుద్యోగ" నాటక ప్రదర్శనము, కుమారి రీట నృత్యము నిర్వహింపబడినవి. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు యిచ్చారు.

"భావి భారత పరిపాలకులుగాను నాయకులుగాను మంచి నడవడికలతో పిల్లలను పెంచాలంటే తల్లి చాల ముఖ్యమని కాబట్టి స్త్రీలు తమ కుటుంబ విషయంలో అతి జాగ్రత్తగా మెలగాలనీ చాగలమర్రి మహిళామండలివారు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కూడా పాల్గొంటూ కుమారి జమునాబాయి అన్నారు".

ఆమె హరిజన బాలుర వసతి గృహము, హైస్కూలును సందర్శించింది. ఈ సమావేశానికి శ్రీమతి ఆర్.కె. అనంతలక్ష్మి అధ్యక్షత వహించారు.

శ్రీమతి శేషు శ్రీరంగమ్మగారు తమ విదేశ పర్యటనను గురించి మాట్లాడుతూ "స్వీడన్ దేశానికి 150 సం॥ క్రితం స్వరాజ్యంవచ్చినప్పటికి గత 50 సం॥ల నుండి తమదేశం ఆర్థికంగా అన్నివిధాల అభివృద్ధి చెందినదని అక్కడి నాయకులుఅన్నారు. అక్కడి స్త్రీలు పిల్లలను ఎలా పెంపకము చేసేది, కుటుంబ విషయాలను వివరించారు. ప్రతివారికి ఉచితవిద్యా, వైద్యా రవాణా సౌకర్యాలు ప్రభుత్వం కలుగజేస్తున్నది. ప్రతి దుకాణంలో స్త్రీలే పనులు నిర్వహిస్తూ వుంటారు. 18 సం॥ల వయస్సు వచ్చిందంటే వారే స్వయంగా జీవించగలరు" అని ఆమె చెప్పారు

[మా-వి]

కలకత్తాకు రాష్ట్రపతి

డా॥ రాజేంద్ర ప్రసాదు ఆగమనం

హౌరా స్టేషన్‌లో ఘనస్వాగతం

కలకత్తా, సెప్టెం 24

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ తన జపాన్ పర్యటనపై యీవేళ ప్రత్యేక రైలులో యిక్కడికి చేరుకున్నారు. హౌరా స్టేషన్‌లో ఆయనకు పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడు పుష్పమాలవేసి స్వాగతం చెప్పింది.

ప్రత్యేకంగా అలంకరింపబడిన ఒక వేదికపైనుండి రాష్ట్రపతి హౌరాస్టేషన్‌లో గౌరవవందనాన్ని స్వీకరించారు.

తరువాత గవర్నర్ పద్మజానాయుడు, ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్‌లతో కలిసి రాష్ట్రపతి డా॥ ప్రసాద్ రాజభవన్‌కు వెళ్ళారు.

రాష్ట్రపతికి స్వాగతమిచ్చే నిమిత్తం ముఖ్యమంత్రి రాయ్, కలకత్తా మేయర్ డా॥ త్రిగుణసేన్, షెరిఫ్ ఎస్.సి. రాయ్ ఇతర ప్రముఖులు అధికారులు హాజరయ్యారు.

మంత్రులు, ఉన్నతాధికారులు ఆయనకు పరిచయంచేయబడ్డారు.

రాష్ట్రపతి ప్రసాద్ రేపు విమానములో జపాన్‌కు బయలుదేరుతారు.

ప్రపంచ ఆరోగ్యసంస్థ కృషి

ప్రాంతీయ కమిటీ 11వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ డా॥ రాధాకృష్ణన్ ప్రశంస

న్యూఢిల్లీ, సెప్టెం 24

ఉప రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడిక్కడ ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆగ్నేయాసియా ప్రాంతీయ కమిటీ 11వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రపంచ ఆరోగ్యసంస్థ మానవజాతి శారీరక, మానసిక ఆరోగ్యాన్నిబాగు పర్చడానికి కృషిచేస్తున్నదని అభినందించారు.

సుమారు 9 దేశాలు, సమితిప్రత్యేక సంస్థల ప్రతినిధులు సుమారు 40 మంది వారంరోజులపాటు జరిగే యీ సమావేశంలో పాల్గొంటున్నారు.

శారీరక ఆరోగ్యం ఎంతముఖ్యమో మానసిక ఆరోగ్యంకూడ అంత ముఖ్యమని డా॥ రాధాకృష్ణన్ అన్నారు. అభివృద్ధిచెందని ఆసియా దేశాలలో ప్రపంచ ఆరోగ్యసంస్థకృషి ప్రత్యేకంగా పేర్కొనదగినదని ఆయనన్నారు.

ఆసియాలో చాల దేశాలు వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధికి ప్రయత్నిస్తున్నవి ఆరోగ్యస్థాయిని పెంపొందించనిదే వాటిని సాధించడం కష్టం. ఈ ప్రాంత ప్రజలు మలేరియా, క్షయ, కలరా, మశూచి మున్నగు రోగాలతో బాధపడుతున్నారు. ఆసియా ప్రజల జీవనస్థాయిని అభివృద్ధి పరచడానికి పోషణస్థాయి, గృహవసతి, పరిసర ఆరోగ్యస్థాయిని అభివృద్ధి పరచాలన్నారు.

భారతదేశ ఆరోగ్య పరిపోషణకు, వైద్యుల శిక్షణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ దోహదం చేస్తున్నందుకాయన అభినందించారు.

కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ యీ సమావేశంలో ప్రసంగిస్తూ యీ దేశంలోని సమస్యలు గ్రామీణ ఆరోగ్య సమస్యలేనన్నారు. అందువలనవే గ్రామీణ ఆరోగ్య కేంద్రాలస్థాపనకు తగుచర్యలు గైకొనబడినవి. 1961 నాటికి 8000 వరకూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పబడగలవనే ఆశాభావాన్నిఆయన వెలిబుచ్చారు.

మలేరియా, క్షయ నిరోధానికి జరిగిన కార్యక్రమాన్ని వివరించి కుష్ఠు, బోదకాలు, సుఖవ్యాధుల నిరోధానికి కూడ దేశవ్యాపితమైన ఉద్యమాలు కొనసాగినవన్నారు.

ఆ తరువాత ఆఫ్ఘనిస్థాన్, బర్మా, సిలోన్, ఇండియా, ఇండోనీషియా, నేపాల్, థాయిలండ్, బ్రిటన్‌ల తరపున యీ సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులు ప్రసంగించారు.

ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ సి. మణి అధ్యక్షుడుగా వ్యవహరించారు.

రేపటినుండి గ్రామీణ ఆరోగ్యసమస్యలు, కమ్యూనిటీ అభివృద్ధి ఆరోగ్య అంశాలు, వైద్యశిక్షణ మున్నగువాటిపై సమావేశం చర్చ జరుపుతుంది.

—

మునిసిపల్ కార్పొరేటర్ విడుదల

అదనపు సెషన్సుజడ్జి తీర్పు

హైదరాబాదు, సెప్టెం 24

అమ్మకంపన్ను ఉద్యోగులు తమ విధుల్ని నిర్వహించడంలో అవరోధం కలిగించాడనే ఆరోపణపై నగర మెజిస్ట్రేటుచేరు- 500 జరిమానా లేక ఒకనెల జైలుశిక్ష విధించబడిన మునిసిపల్ కార్పొరేటర్ శ్రీపోకర్ మల్ గుప్త అపీలును హైదరాబాద్ అదనపు సెషన్సుజడ్జి శ్రీ నందగిరి వెంకటరావు దళులుపర్చుకొన్నారు.

జడ్జి ముద్దాయిని విడుదల చేస్తూ ప్రాసిక్యూషన్ జరిపేముందు వాణిజ్య పన్ను ఆఫీసర్ ఆమోదాన్ని పొందాలని, అది జరగలేదని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రణాళికకై డబ్బు తక్కువకాదు

బాకీలు, ఉన్న పన్నులు వసూలుచేస్తే పెద్దగా కొత్తపన్నులు వేయనక్కరలేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరణ

హైదరాబాద్, సెప్టెం 24

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక రాష్ట్రవనరాల అంచనా 175 కోట్లు ఉండగా అందులో ఏమీలోటు సంభవించబోదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు. కొన్ని పథకాల విషయంలో కొంత ధనాభావం ఉందిగాని ప్రణాళిక సీలింగ్‌లోనే సర్దుబాటు జరిగితే పూర్తి మొత్తాన్ని ఖర్చుపెట్టవచ్చునని ఆయన వివరించారు.

రాష్ట్ర ప్రణాళిక యీయేటిఖర్చు అంచనాను 1.2 కోట్ల వరకు కేంద్రం పెంచినందుకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సంతృప్తిని వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన సంప్రదింపులపట్ల కూడా ఆయన సంతృప్తి వెల్లడించారు.

ప్రణాళిక ఖర్చుకై రాష్ట్రప్రభుత్వం తన కవసరమైన ధనాన్ని తాను సంపాదించగలదన్న విశ్వాసాన్ని కూడా ఆయన ప్రకటించారు.

ప్రస్తుతం ఉన్న పన్నులనే వసూలు చేయడంలో జాగ్రత్తపడితే చాలుననీ రివెన్యూ, ఎక్సయిజు పద్దులక్రిందగల భారీ మొత్తాల బాకీలను వసూలు చేస్తే చాలుననీ "పెద్దగా కొత్తపన్నులు విధించ నక్కరలేదనీ" శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

తన కాశ్మీర్ పర్యటనను ప్రస్తావించి అది చాల ఆనందప్రదంగా ఉందనీ యీ యేడు కాశ్మీర్ లో పంటలు చాల బాగా పండుతున్నాయనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

మంత్రివర్గ విస్తరణ సమస్య

నేడు విలేఖరుల గోష్ఠిలో శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ సమస్యపై ఎటువంటి వాద వివాదాలనూ ప్రస్తావించడానికి నిరాకరించారు.

గ్రామప్రజలకు సాధ్యమైనంత త్వరలోనే ఉచిత విద్యా, వైద్య సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నిస్తామని ఆయన అన్నారు

రాష్ట్రానికి ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ అవసరమని ఆయన పునః ప్రస్తావించారు.

విద్యా వైద్య వ్యవసాయ రంగాల్లో ఖర్చు తక్కువగా ఉన్నందుకు ఆయన వచ్చేయేడు యీలోటును భర్తీచేస్తామనీ వస్తు పరికరాల లోటువల్ల ఖర్చు తక్కువవుతున్నదనీ అన్నారు.

మైనర్ ఇరిగేషన్ పని సత్వరంగా జరగడానికై వంద ఎకరాలు అంతకు తక్కువ వైశాల్యానికి చెరువులక్రింద సాగుబడి విషయంలో ఆంధ్ర రూల్స్ అమలు పరచబడుతాయని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో డాక్టర్లు, ఇంజనీర్ల కొరత ఉందనీ మంచి ఛాన్స్‌కోసం వారంతటవారు ఉద్యోగాల్లో చేరకుండా ఉంటే ఏమో కిప్పుళాలను గాని లేకుంటే రాష్ట్రంలో ఉద్యోగములో లేని విజ్ఞులేడనీ ఆయన అన్నారు.

—

వరంగల్ జిల్లాలో కలరా వ్యాధి

రాష్ట్రప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, సెప్టెం 24

వరంగల్ జిల్లా కలరా అంటువ్యాధి ప్రబలిన ప్రాంతంగా రాష్ట్రప్రభుత్వంచే ప్రకటించ బడింది. హైదరాబాద్ అంటువ్యాధుల చట్టం క్రింద జిల్లా హెల్తు ఆఫీసర్‌కు అన్ని అధికారాలూ యివ్వబడినట్లు ఒకగజిట్ ప్రకటనలో పేర్కొనబడింది.

దేశంలో కొరతగానున్న నూనెల ఉత్పత్తి

అధికం చేయడానికి అన్నివిధాల ప్రయత్నాలు

న్యూఢిల్లీ, సెప్టెం 24

కేంద్ర ఉక్కు, మూనె, గనుల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడు లోక్‌సభలో శ్రీ హరిశ్చంద్ర మాథూర్ ప్రశ్నకు జవాబిస్తూ ప్రస్తుతం కొరతగానున్న తైలాలను దేశంలో ఉత్పత్తి చేయడానికి సాంకేతిక పరిమితులకు లోబడి అన్ని విధాలైన ప్రయత్నాలనూ చేయడం జరుగుతుందన్నారు.

గౌహాతిలో నెలకొల్పబడే నూనె శుద్ధి కర్మాగారం కిరసనాయిలు, డీసల్ ఆయిల్ మున్నగు వాటి ఉత్పత్తికి పూనుకొంటుందని ఆయన న్నారు. బొరానిలో నెలకొల్పనున్న నూనె శుద్ధి కర్మాగారంలో లూబ్రికేటింగ్ ఆయిల్ మున్నగునవి ఉత్పత్తి చేయబడుతాయి.

—...

నిడదవోలు మున్సిపాల్టీకి వ్యతిరేకత

నిడదవోలు, సెప్టెం 24

పశ్చిమగోదావరిజిల్లానిడదవోలును మునిసిపాలిటీ చేయాలనే ప్రభుత్వనిర్ణయాన్ని పంచాయతీ వ్యతిరేకిస్తున్నది. సమిశ్రిగూడెం లేకుండా మునిసిపాలిటీని ఏర్పాటుచేయాలని కొన్నివర్గాలు భావిస్తున్నవి.

పెంటపాడు జిల్లాకు కేంద్రం

పెంటపాడు ఎస్. ఇ. ఎస్. జిల్లాకు కేంద్రాన్ని తాడేపల్లి గూడెంకు తరలించే అంశాన్ని ఆలంపురంలో జరిగిన జిల్లాకు సలహాసమితి చర్చించినది.

అయితే శ్రీ మూర్తి రాజు, ఎం. ఎల్. ఎ. జిల్లాకు కార్యాలయం పెంటపాడులోనే ఉండాలంటున్నారు. మొత్తం జిల్లా అంతటికంటె అభివృద్ధి. జిల్లాకుల విషయమై పెంటపాడు బాగా అభివృద్ధికి వచ్చినది.

భర్త హత్యానేరం

జాలే పెద్దులు (85)అనే వడ్డెవానిని పడమటి విప్పర్రు గ్రామంలో అతని భార్య విషంపెట్టి చంపినదని ఆరోపించ బడుతున్నది- పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు పంపారు.

—

భువనేశ్వర్ వద్ద స్వల్పవిమాన ప్రమాదం

భువనేశ్వర్, సెప్టెంబర్ 24

నిన్న మద్రాసునుండి వస్తున్న ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్ డకోటా విమానం ఇక్కడ దిగుతూ వాతావరణం వర్షంతో కూడిఉన్నందున దారి పరిగా కాన్పించక రన్‌వే దాటివెళ్లిపోయింది. ఈప్రమాదంలో ప్రయాణీకులెవ్వరూ గాయపడలేదు.

విమానమాత్రం కొద్దిగా దెబ్బతినింది.

కలకత్తానుండి వంపబడిన వేరే విమానంలో ప్రయాణీకులు తమ ప్రయాణాన్ని కొనసాగించారు.

రేడియో

హైద్రాబాద్ - ఎ

శుక్రవారం, సెప్టెంబర్ 26

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 తె. ఆంజనేయులు: వీణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 కార్యక్రమ వివరణ (ఉర్దూ) కొరాన్ పఠనము: ఖ్వారీమహ్మద్ అబ్దుల్ బారి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 గీత్, 1-00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1-45 విరామ సంగీతము (భ), 1-50 తె-వా, 2-00 వేణువు (భ), 2-10 ఉ-వా, 2-20 ఏయొలిన్ (భ), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, వీటిని ఎదుర్కొవాలి: జాడ్యములు ప్రసంగము, జీవన ప్రగతి, "మా గ్రామం చూడండి" రేడియో నివేదిక, ఊరిబావి ముచ్చటలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 ఈద్-ఈమిలాద్ ప్రాముఖ్యం ప్రసంగము షేక్ మహబూబ్, 7-30 అంబళపులై సోదరులు: వాదస్వరం (తిరుచ్చి నుండి రిలే), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 గీతావళి (భ), 9-50 గాంధీచర్య 10-00 ప్రసంగము, 10-15 శంకర్ రావు: సితార్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-50 హైదరాబాదు- ఎ వలె, 8-15 వయొలిన్; నీలయవిద్వాంసుడు 8-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

30.88 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు-ఎ వలె. 1-00 ఆర్. తె. సూర్యనారాయణ: వీణ (భ), 1-50 హైద్రాబాద్ ఎ వలె, 2-10 గాత్ర సంగీతము (భ), 2-20 హైద్రాబాద్ ఎ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు- ఎ వలె 9-15 పల్లవం వాగీశరావు: వేణువు (భ), 9-30 హైద్రాబాద్- ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని: 7-00 తె-వా, 7-15 టి.సిహెచ్-కృష్ణమాచారి: వయొలిన్, 7-40 గాంధీచర్య భజనావళి, 8-00 అం-వా 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి

కొత్తగూడెంలో మార్వారీయువతి హత్య

భర్త, మామ, మరొకరి అరెస్టు

కొత్తగూడెం, సెప్టెం 24

గత శనివారంనాడు ఇక్కడ కళావతిఅను 25 సంవత్సరాల మార్వారి యువతి మృతి సందర్భంగా హత్య నేరంపై పి-ఐ-సి 302 సెక్షన్ ప్రకారం 3 గురు వ్యక్తులు అరెస్టు చేయబడ్డారు.

ఒక కుటుంబ కలహాల మూలంగా కళావతి అను స్త్రీనిఒక గోతంలోపెట్టి కుట్టి నిప్పుల్లోవేసి సజీవంగా కాల్చారని ఆరోపించబడింది. అరెస్టయిన వారిలో ఆమెభర్త, మామకూడా ఉన్నారు. వారిని జుడిషియల్ కస్టడీలో ఉంచారు.

తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీనుండి ప్రతిపక్ష సభ్యుల గెంటివేత

విరిగిన కుర్చీతో డిప్యూటీ స్పీకర్‌ను స్పృహ తప్పేట్లు కొట్టిన సంఘటన

ఢాకా సెప్టెంబరు 24

తూర్పుపాకిస్తాన్ శాసన సభాంగణంలో కలహించుకుంటున్నందున ప్రతిపక్ష సభ్యులు నిన్న సాయుధ పోలీసు దళాలచే బయటికి గెంటివేయించబడ్డారు.

ఆ సమయంలో సభకు డిప్యూటీ స్పీకర్ షాహిదలీ అధ్యక్షత వహించి ఉన్నాడు. ఒక ప్రతిపక్ష సభ్యుడు విసిరిన విరిగిన కుర్చీముక్కవచ్చి డిప్యూటీ స్పీకర్‌కు తగిలింది. ఆతడు స్పృహ తప్పిపడిపోగా చికిత్సకై ఢాకా మెడికల్ కాలేజిఆసుపత్రికి కొంపోయారు.

తరువాత అధ్యక్షవర్గంలోని సయ్యదు జియాల్ హాసన్ సభకు అధ్యక్షత వహించారు.

మ॥ 1-00 ఆకాశవాణి రికార్డులు 1-30 వాద్యసంగీత్(భ), 1-40 హిం.వా 1-50 తె.వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, వీటిని ఎదుర్కొవాలి: జాడ్యములు ప్రసంగము, జీవనప్రగతి, "మా గ్రామము చూడండి" రేడియో నివేదిక, ఊరిబావి ముచ్చటలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 ఈద్-ఈమిలాద్ ప్రాముఖ్యం ప్రసంగము షేక్ మహబూబ్, 7-30 తిరుచ్చి నుండి రిలే, 9-00 అం-వా 9-15 పాతకోటు నాటిక రచన: బందా కనకలింగేశ్వర రావు, 9-30 గీతావళి (భ) (హైద్రాబాద్ నుండి రిలే), 9-50 టి.సిహెచ్. కృష్ణమాచారి: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మహత్తరమైన 4 వ సంయుక్త వారము

ఆదర్శలోక్ సమర్పించు

"తీర్థయాత్ర"

(సతీ పూర్ణమాసి పవిత్ర గాథ)

తా॥ మహిపాల్, జైమాల, హీరాలాల్.

(ఇండియాలోని 300 పుణ్యస్థలాలు గేవాకలర్‌లో చూపబడును)

ప్యాలెస్ కమల్

హైద్రాబాద్.

(Trupix) (ప్రొడక్షన్ పిక్చర్స్ విడుదల)

అద్భుతమైన 6 వ సంయుక్త వారం

కుటుంబములకు అత్యుత్తమ కథావస్తువు.

పుష్ప పిక్చర్స్ వారి

* ఘర్ సంసార్ *

తా॥ నర్గిస్, బాల్‌రాజ్ సహానీ, రాజేంద్రకుమార్, షమ్మి, బేబిదేవికా, జానీవాకర్.

నిర్మాత: ఎ. ఎ. నదియద్‌వాల. దర్శకత్వం: వి. యం. వ్యాస్. సంగీతం రవి.

అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Trupix) విజయ రిలీజ్.

అక్టోబరు 1 నుండి దేశంలో మెట్రిక్ తూనికలు, కొలతలు

[శ్రీ లాల్ సి. వెర్మన్.]

(భారత ప్రమాణీకరణ సంస్థ డైరెక్టరూ, భారత ప్రభుత్వ ప్రమాణీకరణ వ్యవహారాల సలహాదారు)

మెట్రికు పద్ధతి కొలతలూ, తూనికలు 1959 అక్టోబర్ ఒకటవ తేదీన అమలులోకి రావడంతో భారత ప్రజల ఆర్థిక జీవితంలో కొత్త శకం ప్రారంభం కాగలదు. ఈ సంస్కరణ ప్రయోజనాలను పూర్తిగా పొందడానికి వీలుగా ఒక సంవత్సరం క్రిందటే దశాంశ పద్ధతి నాణెములను అమల్లోకి తేవడం జరిగింది. వర్తక వాణిజ్య రంగాలలోని సకల కార్యకలాపాలు కొలతలు, తూనికలు వాటి ప్రమాణాల ప్రాతిపదికపైన కొనసాగుతాయి. భారతదేశ ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధంగా పెంపొందించడానికి సరైన నడతలుగలిగే దేశమంతటికీ ఒకే ఒక శాస్త్రీయమైన పద్ధతిని ప్రవేశపెట్టడానికి నిర్ణయం జరిగింది.

మెట్రికు పద్ధతి కొలతలు, తూనికలు భారతదేశంలో ప్రవేశపెట్టాలన్న అభిప్రాయం యీనాటికి కాదు. 19 వ శతాబ్దం మొదట్లోనే యీ విషయమై అనేక ప్రయత్నాలు జరిగాయి. 1947 లో దేశానికి స్వాతంత్ర్యం రాగానే, వాడుకలోవున్న కొలతలు, తూనికల పద్ధతి యొక్క అవక తవకలు, అందువల్ల ప్రజలకు కలుగుతున్న నష్టాలను, రైతుల సాధక బాధకాలను ప్రభుత్వం గుర్తించి కొలతలు, తూనికల విషయంలో దేశమంతటికీ ఒకే పద్ధతిని రూపొందించడానికి తగు చర్యలను సూచించడానికి అవసరమైనయంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరంలోనే ప్రభుత్వ తోడ్పాటుతోను, వాణిజ్య పారిశ్రామిక రంగాల చేయూతతోను భారత ప్రమాణీకరణ సంస్థను నెలకొల్పారు. కొలతలు, తూనికల విషయంలో ప్రభుత్వానికి సలహా లివ్వడముయీసంస్థబాధ్యతలలో ఒకటి. కొలతలు తూనికల ప్రమాణీకరణ సమస్యను సాకల్యంగా పరిశీలించి సముచితమైన సిఫార్సులను చేయవలిసిందని భారత ప్రమాణీకరణ సంస్థను కోరడం, యీ సంస్థ ఒక ప్రత్యేక సంఘాన్ని యిందు నిమిత్తం నెలకొల్పడం జరిగాయి.

ఈ ప్రత్యేక సంఘం సుమారు రెండు సంవత్సరాల పాటు దేశవ్యాప్తంగా విచారణలు, పరిశీలనలు జరిపి, 1949 డిసెంబరులో యీ ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. మెట్రికు పద్ధతిని సమగ్రంగా 11 నుంచి 15 సంవత్సరాలుగా దశల వారీగా అమలు జరపాలనీ, దశాంశ నాణెముల పద్ధతిని మాత్రం అంతకు ముందు ప్రవేశపెట్టాలనీ సిఫారసు చేసింది. పల్లికు, ప్రైవేటు రంగాలలో మెట్రికు పద్ధతిని ప్రవేశపెట్టే విధానాన్ని గురించీ, దశల వారీగా మార్పులను గురించీ, కేంద్ర ప్రభుత్వం చేయవలసిన శాసనాన్ని గురించీ రాష్ట్రాలు ఆమోదించ తగ్గ నమూనా శాసనాన్ని గురించి స్థూలంగా కొన్ని సూచనలు కూడ యీ సంఘంహరు చేశారు.

దేశ ప్రజలలో అధిక సంఖ్యాకులు నిరక్షరాస్యులు కావడంవల్ల వారికి యీ పద్ధతిని గురించి సవివరంగా తెలియచెప్పడానికీ, పురాతన యంత్రపరికరాలు వాడుకలోనుంచి పోయే అవకాశాన్ని కల్పించడానికీ యీప్రత్యేక సంఘం దశల వారీ కార్యక్రమాన్ని సిఫారసు చేసింది

ఈ ప్రత్యేక సంఘం నిదేశకను ప్రభుత్వం కూలంకషంగాపరిశీలించడం జరిగినా ఆనాటి రాజకీయ సమస్యలకు అత్యధిక ప్రాధాన్యం యివ్వడంవలన వచ్చినందున ప్రభుత్వంయీవిషయంలో ఎట్టి చర్య తీసుకోలేకపోయింది. ఆ తర్వాత 1954 లో ప్రణాళికా రచనా సంఘం దీనిని బయటికితీసి, వెంటనే చర్య తీసుకోవల్సిందిగా ప్రభుత్వానికి సిఫార్సు చేసింది

కొలతలు, తూనికల చట్టం

ఈ విషయంలో ప్రభుత్వానికి తోడ్పడేందుకు 1955 ఏప్రిల్ లో వాణిజ్య మంత్రి, శ్రీ నిత్యానంద కనుంగో అధ్యక్షత క్రింద ప్రభుత్వం మెట్రికు పద్ధతి వ్యవహారాల స్థాయీ సంఘాన్ని నెలకొల్పింది. దశాంశ నాణెములను, మెట్రికు పద్ధతి కొలతలు, తూనికలను ప్రవేశపెట్టడానికి అవసరమైన చట్టాలు రూపొందాయి, 1955 వ సంవత్సరపు కొలతలు, తూనికల ప్రమాణీకరణ చట్టం యూనియన్ పార్లమెంటు చరచరా ఆమోదించడం జరిగింది.

అంతర్జాతీయ వాడుకల నాధారంగా తీసుకొని మీటరు కొలతకు మూల ప్రమాణంగాను, కిలోగ్రాము తూనికకు మూల ప్రమాణంగాను కొలతలు తూనికల శాసనం నిర్వహించింది. కాలాన్ని కొలవడానికి మూల ప్రమాణం సెకండు అనీ ఘనపరిమాణాన్ని కొలవడానికి మూలప్రమాణం లిట్టర్ అనీ కూడ యీ చట్టం ప్రమాణీకరించింది. మార్పిడి కాలం ప్రత్యేక సంఘం సిఫారసుచేసినట్లుగా 11 నుంచి 15 సంవత్సరాలుగాక, 10 సంవత్సరాలు చాలని యీ శాసనం పేర్కొన్నది.

ఈ సంస్కరణ అమలుకు సంబంధించిన వివిధ విషయాలపై సలహా యివ్వవల్సిందిగా ప్రమాణీకరణ సంస్థను కోరారు. ఆ విధంగా మెట్రిక్ స్థాయీ సంఘంలోను, యితర ఉపసంఘాలలోను భారత ప్రమాణీకరణ సంస్థకు ప్రాతినిధ్యం యిచ్చారు.

భారతదేశంలోని అన్నిరంగాలకు మెట్రికు పద్ధతిని వర్తింపచేయడానికి ప్రమాణీకరణ సంస్థ ఒక దశవర్ష ప్రణాళికను రూపొందించింది. ఈ పథకం ప్రకారం నిర్ణయించేప్రమాణాలతోపాటు మెట్రికు పద్ధతివిషయంలో ప్రభుత్వ నిర్ణయం పూర్తి మార్పు అమలులోకి రాగల కాలం మొదలైన వాటికి సంబంధించిన సమాచారం జతపరచి వుంటుంది

ప్రణాళికా కాలం ప్రారంభ సమయానికి ఖరారుఅయి అచ్చుకాని ప్రమాణాలను మాత్రం మార్పు చేయరు. మెట్రికు పద్ధతికి చెందని యూనిట్లతో ప్రస్తుతం వాడుకలో వున్న ప్రమాణాల విషయంలోవాటిని సవరించేటప్పుడు మెట్రికుపద్ధతియూనిట్లను వాటిలో చేరుస్తారు. పది సంవత్సరాల కాలంలో యీ ప్రమాణాలలో చాలభాగం సవరించబడుతాయి. మిగిలిన వాటిని ప్రత్యేకంగా మెట్రిక్ పద్ధతి యూనిట్లను ప్రవేశపెట్టడానికి విధిగా సవరిస్తారు.

ప్రస్తుతం తయారీలోవున్న ప్రమాణాల విషయంలో ఆయా పరిశ్రమల పురోభివృద్ధికి అడ్డు తగలకుండా వుండే పద్ధతిలో వీలైనంతవరకూ మెట్రికు పద్ధతికొలతలు ప్రవేశపెట్టడానికిప్రయత్నం జరుగుతున్నది. మెట్రికు పద్ధతిని యిప్పుడే ప్రవేశపెట్టడానికి కొన్ని పరిశ్రమలకు సాధ్యం కాకపోతే తాత్కాలిక చర్యగా బ్రాకెట్లలో అడుగుల్లోను పౌనులలోను ఎంతకు సమానమో తుందో తెలియచేయాలి. క్రమేణా అంటే పది సంవత్సరాల గడువులోపల ఆ పరిశ్రమలు మెట్రికు పద్ధతిని పూర్తిగా అమలు జరపగానే ఆ బ్రాకెట్లను తొలగించవచ్చును.

మెట్రికు పద్ధతి కొలతలు పాత్రలను, తూనికరాళ్ళను భారీ ఎత్తున ఉత్పత్తి చేయడానికి వీలుగా భారత ప్రమాణీకరణసంస్థ ప్రత్యేక సంఘం స్వల్ప వ్యవధిలోనే వీటన్నింటికి ప్రమాణాలు తయారుచేసింది. పాతవీ, కొత్తవీ వాడుకలో వుండేసంధి కాలంలో తికమకలు రాకుండా కొత్తవి షడ్భుజాకారంలోను, పాతవి వర్తులాకారంలోనూ వుంటాయి. ఇదేవిధంగా వాణిజ్య కలాపాలకు, వెండి బంగారు వ్యాపారానికి వేరు వేరు ఆకారాల తూనిక రాళ్ళువుంటాయి. వీటన్నింటిపైన వేర్వేరు గుర్తింపు చిహ్నాలు వుంటాయి.

మెట్రికు పద్ధతి కొలత పాత్రల ప్రమాణాలు 20 మిల్లిమీటర్లనుంచి 20 లిట్టర్లవరకూ నిర్ణయించారు. పెట్రోలియం కంపెనీలకు టోకు వ్యాపారులకు అవసరమైన పెద్దరకం కొలత పాత్రలకు ప్రత్యేక ప్రమాణాలనుజారీ చేస్తారు. పాలు మొదలైన వాటిని కొలవడానికి వర్తులస్తంభాకారం పాత్రలను ఉపయోగిస్తారు. ఖనిజతైలాల కొలతలకు శంఖు ఆకారంలోని పాత్రలను ఉపయోగిస్తారు. ఇవి ద్రవ పదార్థాలను కొలవడానికి మాత్రం పనికి వస్తాయి.

ఆహారధాన్యాలు, నూనె గింజలు మొదలైన వాటివిషయంలో కొలతల కంటె తూనికలపద్ధతి ప్రవేశపెట్టాలని సిఫారసు చేశారు. క్రమంగా ఘనపదార్థాలను కొలిచేపాత్రలు ఉపసంహరించడం జరుగుతుంది. మెట్రికు పద్ధతిగాజు, ప్లాస్టికు కొలత పాత్రలకు ప్రత్యేక ప్రమాణాలుతయారుచేశారు. మందులు అమ్మకంలో ఉపయోగించడానికి వర్తులాకారపు పాత్రలు, శంఖు ఆకారపు పాత్రలు వుంటాయి. శంఖు ఆకారంలోవుండేవి యీ క్రింది వరుసలో ఉన్నాయి. 200, 100, 50, 20, 10, 5 మిల్లి లిట్టర్లలో వున్నాయి. వర్తులాకారపు పాత్రలు 1,000, 500మిల్లిలిట్టర్లలో వున్నాయి. వంగని కొలత బద్దలు, చుట్ట చుట్టేలోపు కొలతబద్దలకుప్రమాణాలు అచ్చులో ఉన్నాయి.

వస్త్రాలు, రిబ్బన్లు వాటికి పోలిన యితర వస్తువులను కొలవడానికి యీ రేకుబద్దెలు వుపయోగిస్తారు. కొయ్యబద్దలు ముఖ్యంగా కలప వ్యాపారంలో వుపయోగిస్తారు. రేపుబద్దెలు 2,5,10,20,80,50 మీటర్లలో వుంటాయి. 1 మీటరు, అరమీటరు రేకుబద్దెలు, 2 మీటర్ల కొయ్యబద్దెలుకూడ వున్నాయి. కారట్ల తూనిక, ఉక్కుబద్దెలకు కూడ ప్రమాణాలు సిద్ధంగా వున్నాయి, తూనిక యంత్రాలకు ప్రమాణాలను నిర్ణయించడానికి ప్రయత్నం జరుగుతోంది.

మెట్రికు పద్ధతి కొలతలు, తూనికలకు ప్రమాణాల విడుదలతోపాటు, అవసరమైన జంత్రీలకు కూడ ప్రమాణాలు తయారు చేయడం జరుగుతున్నది. పొడుగు, వైశాల్యం, ఘనపరిమాణపు కొలతలు, తూనికలుశాస్త్రీయమాలు, వేగం, సాంద్రత, పీడన, శక్తి, వేడి మొదలైన వాటికి సంబంధించి మూల ప్రమాణాలు, ద్రవ్య సంబంధమైన యూనిట్లు, వాటికి సంబంధించిన సమగ్రమైన జంత్రీలను ప్రమాణీకరణసంస్థ తయారు చేసింది. విజ్ఞాన సాంకేతిక శాస్త్రాల విద్యార్థుల వుపయోగం నిమిత్తం ప్రాథమిక యూనిట్లు, మార్పిడికి సంబంధించిన నిష్పత్తి, యితర మానాలుగల ఒక చిన్న సమాచార గ్రంథాన్ని యీ సంస్థ తయారు చేస్తున్నది.

ఇంజినీరింగు పరిశ్రమకు, భవన నిర్మాణ పరిశ్రమలూ అవసరమైన వాటికీ, విద్యుచ్ఛక్తి వస్తువులకు ప్రమాణాలను నిర్ణయించారు. బంగీలకు వుపయోగించే లోహపు దబ్బాలకు ప్రమాణాలను మెట్రిక్ పద్ధతిలో నిర్ణయించడానికి ప్రయత్నం జరుగుతుంది.

వివిధ పరిశ్రమలలో వాడకమయ్యే వాటికి జాతీయ ప్రమాణాల నిర్ణయం దేశ లభివృద్ధి ప్రణాళికలు, పరిశ్రమల పురోభివృద్ధి కృషితో సంబంధం కలిగి వుంది మెట్రికు పద్ధతిని అన్ని రంగాలలో క్రమబద్ధంగా ప్రవేశపెట్టడానికి గాను ముఖ్యంగా ఇంజినీరింగు పరిశ్రమకు సంబంధించిన వస్తువుల విలువలను మెట్రికు మానంలోకి మార్చడానికి తాత్కాలిక ఏర్పాట్లు సరిపోవని ప్రణాళికా రచయితలు గుర్తించాలి.

ఉత్పత్తులను, ఉత్పత్తి విధానాలలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి, సులభతరం చేస్తే మనం ఎగుమతులను పెంపొందించడానికి ఎక్కువ అవకాశాలున్నాయి. మెట్రికు పద్ధతి పూర్తిగా అమలులోకి వచ్చేటట్లు చేయడమేగాక యీ పద్ధతివల్ల కలిగేప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోడానికి కృషి జరగాలి.

అక్టోబరు 1న ప్రారంభోత్సవం

వివిధ రాష్ట్రాలలో కొన్ని నిర్ణీత ప్రాంతాలలో అక్టోబరు 1వ తేదీన మెట్రిక్ కొలతలు తూనికలు అమలులోకి వస్తాయి. ఈ కొత్తపద్ధతి అంచలవారీగా రెండు లేక మూడేళ్ళలో ప్రవేశపెడ్తారు. ఈ సంధి కాలంలో పాతపద్ధతి కొత్తపద్ధతి రెండు కూడా అవలంబిస్తారు.

అంటే అక్టోబరు 1వ తేదీ నుంచి మెట్రిక్ తూనికలనే వాడాలనే నిర్బంధం ఏమీలేదు. దేశం అంతటా యీ మార్పు క్రమేణా అమలుజరుపుతారు సంధికాలంలో ప్రజా సామాన్యానికీ వర్తకులకూ కొత్తతూనికల ఉపయోగాన్ని గురించీ సౌలభ్యాన్ని గురించీ బోధించి వారికా తూనికలు పరిచితమయ్యేట్టు చేస్తారు. కొంత పరిచయం ఏర్పడిన తరువాతనే, పాతపద్ధతిని పూర్తిగా తొలగించి కొత్తపద్ధతిని సార్వత్రికంగా ప్రవేశపెట్టటం జరుగుతుంది కొన్ని నిర్ణీత ప్రాంతాలలో అక్టోబర్ 1వ తేదీన కొత్తపద్ధతిని ప్రవేశపెట్టినా, దానితోపాటు పాతపద్ధతినికూడా ఒక రెండేండ్లపాటు అనుసరించ నిస్తారు. అంటే 1960 సెప్టెంబరు 30 వరకు రెండురకాల పద్ధతులు అమలులో ఉంటాయి. మెట్రికుపద్ధతి యిలా క్రమంగా దేశానికంతటికీ వర్తింపచేయబడుతుంది.

జవుళి, ఇనుము, ఉక్కు, ఇంజినీరింగు భారీ రసాయనాలు, సిమెంటు, ఉప్పు, గాజు, రిఫ్రాక్టరీలు, ఇనుముతోకలియని లోహాలు, రబ్బరు, కాఫీవంటి ప్రధాన పరిశ్రమలలోకూడా మెట్రికు పద్ధతిని అక్టోబరు 1 నుంచి ప్రవేశపెడతారు. అయితే ఈపరిశ్రమలలోనయితం పాతపద్ధతిని రెండేండ్లపాటు అవలంబించనిస్తారు. దరిమిలాను క్రమంగా ఈపద్ధతి ఇతర పరిశ్రమలకు వ్యాపారులకు విస్తరింప చేయబడుతుంది పైజెప్పిన ప్రధాన పరిశ్రమలలోమెట్రికు పద్ధతిని ముడిసరుకు కొనుగోలు, ఉత్పత్తుల విక్రయాలలో అవలంబిస్తారు. మిల్లులకూ ముడిసరుకు సరఫరా దార్లకూ, ఉత్పత్తి కొనుగోలు దార్లకూ మధ్యజరిగే వ్యాపారంలోనే యీ మార్పు ప్రవేశపెట్టడం అవుతుంది. చిల్లర వ్యాపారం మాత్రం యథాప్రకారంగానే సాగుతుంది. జనవసర పరిశ్రమ సౌకర్యార్థం, అపరిశ్రమదారులు సాగించే టోకు వ్యాపారంలో జూలై 1 నుంచే ఈ కొత్త పద్ధతిని ప్రవేశపెట్టారు. అక్టోబరు 1 నుంచి ప్రభుత్వంశాఖలకు డిపార్టుమెంటులో, పారిశ్రామిక సంస్థలు స్టోర్సు సరఫరా కొనుగోళ్ళలో మెట్రిక్ పద్ధతిని ఉపయోగించవచ్చును. ఇండియన్ ఏర్ లైన్సు కార్పొరేషను, ఏర్ ఇండియా ఇంటర్నేషనల్ కార్పొరేషనుప్రయాణీకుల సామానులను సరుకు అక్టోబరు 1 నుంచి మెట్రిక్‌పద్ధతిలోనే తూస్తారు.

భూమిగనుల సర్వేయికనుంచి మెట్రికుపద్ధతిలోనే సాగుతుంది. ప్రభుత్వంశాఖలకు ఆయా డిపార్టుమెంటులు ప్రచురించే సాంకేతిక, గణాంక వైజ్ఞానిక సమాచారంలో మెట్రిక్ తూనికలు, కొలతలనే వినియోగించడం అవుతుంది. అక్టోబరు 1వతేదీన ఈ క్రింది ప్రాంతాలలో మెట్రికు తూనికలు ప్రవేశపెడతారు.

ఆంధ్రప్రదేశ్:- విశాఖ పట్టణం, కృష్ణా, గుంటూరు, కర్నూలు హైదరాబాద్ వరంగల్, నిజామాబాద్ జిల్లాలు.

మద్రాసు:- మద్రాసు చెంగల్పట్టు, దక్షిణార్కాటు, ఉత్తర ఆర్కాటు జిల్లాలు

మైసూరు:- బెంగుళూరు, రాయచూరు, ధార్వార్ జిల్లాలు.

ఒరిస్సా: బరంపురం, కటకం, సంబల్పూర్ మునిసిపల్ ప్రాంతాలు.

ఇవిగాక అస్సాం, బీహారు, బొంబాయి, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలోకూడా కొన్ని ప్రాంతాలలో మెట్రికుపద్ధతిని ప్రవేశ పెట్టడం అవుతుంది. అంతేకాక ఆంధ్ర ప్రదేశ్, బొంబాయి, మధ్యప్రదేశ్, మద్రాసు, మైసూరు, పంజాబు రాష్ట్రాలలో క్రమబద్ధమయిన మార్కెట్లలోకూడా మెట్రికుపద్ధతిని ప్రవేశ పెడతారు

కేంద్ర పాలిత ప్రాంతాలలో అక్టోబరు 1 నుంచి యీ క్రింది ప్రదేశాలలో మెట్రిక్‌పద్ధతి ప్రవేశపెడతారు. ఢిల్లీ అంతటా హిమాచల్ ప్రదేశ్‌లో మాండి, సిర్మూర్ జిల్లాలు, మణిపూర్‌లో ఇంఫాల్ మునిసిపల్ ప్రాంతం త్రిపురాలో అగర్తాలో మునిసిపల్ ప్రాంతం, అండమాన్ నికోబార్ దీవులలో పోర్టుబ్లయిర్ ప్రాంతం.

మీకు తెలియునా?

మెట్రిక్ పద్ధతిని చట్టరీత్యా 77 దేశాలలో ప్రవేశపెట్టడం జరిగింది. 16 దేశాలలో ఈ పద్ధతిని ఐచ్ఛికంగా ప్రయోగించుకోవచ్చును.

మెట్రిక్ పద్ధతిని చట్టరీత్యా అవలంబించిన ఆసియా దేశాలపేర్లు. ఆ పద్ధతి ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టబడింది ఆ వివరాలు ఈదిగువ పొందుపరచబడ్డాయి:—ఆఫ్ఘనిస్తాన్ (1928); కాంబోడియా (1914); వైవా (1980); ఇండోనీషియా (1938); ఇరాన్ (1935); ఇజ్రేల్ (1954); జపాను (1952); జోర్డాన్ (1954); ఫిలిప్పీన్స్ (1917); దక్షిణ కొరియా (1949); సూదినామ్ (1917); సిరియా (1935); థాయ్ లాండ్ (1936); దక్షిణ వీత్నాం (1911).

ఇండియాలో మెట్రిక్ పద్ధతిని ప్రవేశ పెట్టే నిమిత్తం 1871 లోనే ఒక చట్టం ఆమోదించబడింది; కాని నాటి ప్రభుత్వం ఆ చట్టాన్ని అమలు జరుపలేదు.

ఫ్రెంచి విప్లవానంతరం, ఫ్రాన్సులో క్రమబద్ధమైన తూనికలు కొలతల పద్ధతిని ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదన జరిగింది. మెట్రిక్ పద్ధతిని 18 వ శతాబ్దం చివరలో ఫ్రాన్సులో కనిపెట్టారు. 1840 నాటికి ఫ్రాన్సులో మెట్రిక్ పద్ధతిని పూర్తిగా అమలు జరప గలిగారు.

ఆ తర్వాత మెట్రిక్ పద్ధతి త్వరితంగా ఇరుగు పొరుగు దేశాలకు వ్యాపించింది. ఫ్రాన్సుతో తన సంబంధాలు సౌహార్దపూరితంగా లేకపోయినా, జర్మనీ ఈ మెట్రిక్ పద్ధతిని 1812 లోనే అమలు జరిపింది.

బ్రిటన్, అమెరికాలు తమ వాణిజ్య వ్యాపారాలలో మెట్రిక్ పద్ధతిని పూర్తిగా అమలు జరపకపోయినా, బ్రిటన్ 1864 లోనూ అమెరికా 1866 లోను ఈ పద్ధతి వినియోగాన్ని చట్టరీత్యా గుర్తించాయి. అమెరికాలో గజం ఇన్ని మీటర్లనీ, పౌను యిన్ని కిలోగ్రాములనీ చట్టరీత్యా నిర్వచించడం జరిగింది.

కామన్వెల్తు దేశాలూ అమెరికాతో కలిసి బ్రిటన్ మెట్రిక్ పద్ధతిని 20 ఏళ్ళ గడువులో అమలు జరపాలని 1951 లో హాడ్సన్ కమిటి సిఫార్సు చేసింది; కాని ఈ మార్పు ప్రవేశపెట్టడం చాలా ఖర్చుతోకూడిన పని అనే కారణంచేత, బ్రిటిష్ ప్రభుత్వం ఈ సిఫార్సును ఆమోదించలేదు. బ్రిటన్‌లో మెట్రిక్ పద్ధతిని ప్రవేశ పెట్టడంవల్ల కలిగే పరిణామాలను గురించీ, దాని సాధక బాధకాలను గురించీ, నిపేదిక తయారుచేసే నిమిత్తం బ్రిటిష్ విజ్ఞాన అభివృద్ధి సంస్థ వారు సర్ హ్యూబీవర్ అధ్యక్షతన ఇటీవల ఒక కమిటీని నియమించారు.

భారత దేశపు గ్రామసీమలలో సుమారు 143 రకాల విభిన్న కొలమాన తులమానాలు అమలులో ఉన్నట్లు 1955లో నేషనల్ సాంపుల్ సర్వేవారు సుమారు 1800 గ్రామాలలో జరిపిన సమూనా సర్వేవల్ల తేలింది. ఘన పరిమాణం కొలతకు 150 పద్ధతులూ, భూ విస్తీర్ణం కొలతకు 180 పద్ధతులూ వాడుకలో ఉన్నట్లు కూడా తెలిసింది.

100 పైచిల్కు రకాల మణుగులు వాడుకలో ఉన్నాయి; ప్రామాణికమైన మణుగు 3200 తులాలకు సమానం కాగా, వాడుకలో ఉన్న మణుగు రాళ్ళ బరువు 280 తులాల మొదలు 8320 తులాలవరకూ ఉన్నట్లు తేలింది.

ఇలాగే వాడుకలో ఉన్న శేర్ల బరువు 8 తులాల మొదలు 160 తులాల వరకు ఉంది; ప్రామాణికమైన శేరు 80 తులాలకు సమానం.

మీటరుభూమి యామ్యోత్తర రేఖ (మెరిడియన్)లో 4 కోట్ల వంతుకు సమానమని నిర్వచించ బడింది.

C 1 మీటరు నిడివి, అదే పొడవు అదే ఎత్తుగల ఘనంలో పట్టే నీటి బరువు 1 కిలోగ్రాముగా నిర్వచించారు. ఈ నీటి ఘన పరిమాణం 1 లిట్టరు అనికూడా నిర్ణయించారు.

తూనికల జంత్రి

చటాకులు		గ్రాములు
1		58
2		117
3		175
4		233
5		292
6		350
7		408
8		467
9		525
10		583
11		642
12		700
13		758
14		816
15		875
సేర్లు	కిలోగ్రాములు	గ్రాములు
1		930
2	1	870
3	2	800
4	3	730
5	4	670
6	5	600
7	6	530
8	7	460
9	8	400
10	9	330
11	10	260
12	11	200
13	12	130
14	13	60
15	14	
16	14	930
17	15	860
18	16	800
19	17	730
20	18	660
21	19	600
22	20	530
23	21	460
24	22	390
25	23	330
26	24	260
27	25	190
28	26	130
29	27	60
30	27	990
31	28	930
32	29	860
33	30	790
34	31	730
35	32	660
36	33	580
37	34	520
38	35	460
39

హైద్రాబాద్‌కు

మరియొ పర్యాగమను రా
మీ బాధా నివారణకొఱకు
సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత ఔషధము.

"నవరత్న కల్ప"

కనిపెట్టినవారు
హైద్రాబాదు(తిరుగుప్రయాణములో)
నందు ప్రతి నెల 27 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30 వరకు.
28 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.
తాజ్‌మహల్ హోటల్
కింగ్‌కోఠిరోడ్.
(ఫోన్: 5591) నందు

కలిసి సంప్రతింపదగును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.
గుండెజబ్బు, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లుకోడర్మా, బోదకాళ్లు, ఉబ్బసము, మొలలు, అతిమరుపు, హిస్టీరియ, అతిమూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు
"నవరత్నకల్ప" వాడండి.
Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

ప్రకటన

బ్రాండ్ న్యూ కాన్వాంట్స్ జి. ఇ. సి., ఎ. యి ఐ. కిర్లోస్కర్ మోటార్లు, స్లిప్‌రింగ్ మోటార్లు, ఆయిల్ సర్క్యూట్ బ్రేకర్లు, డీసెల్ ఇంజనులు లభించును.

సంప్రదించండి :-
వెస్టరన్ కమర్షియల్ కంపెనీ
లెంటన్ ఛాంబర్స్,
దలాల్ స్ట్రీట్, బొంబాయి-1.

నెఱిసిన వెంట్రుకలు

మా సువాసనగల ఆయుర్వేదిక్ నూనెను వాడండి తల కొప్పి నివారణమగును. నేత్ర దృష్టి బాగుపడును. వెంట్రుకలు కొద్దిగా నెఱిసినరు 8/8/- లకు ఒక సీసా లేక ఎక్కువగా నెఱిసిన రు. 5/- ఒక సీసా లేక పూర్తిగా నెఱిసిన రు. 7/- ఒకసీసా వాడండి. తప్పిన యెడల, పైకము వాపసు.

Deshkalyan Aushadhaly
(401)
P. O. Wazirganj, [Gaza]

ప్రభుత్వోపాధ్యాయ సంఘము

తాలూకా శాఖల ఎన్నికలు

మేడ్చల్, సెప్టెంబరు 24

శనివారమున మేడ్చల్ తాలూకా యూనియన్ ఆధ్వర్యమున తాలూకాలోని వివిధ గ్రామముల కేంద్ర పాఠశాలలందు జరిగిన ప్రభుత్వోపాధ్యాయ సంఘపు శాఖల ఫలితములు యీ దిగువ ప్రకటింపబడినవి:

(1) అలియాబాదు: కార్యదర్శి శ్రీ పి యం. కిషన్ రావు, ట్రెజరర్: శ్రీ యన్. బాలరాజరెడ్డి, సభ్యులు: శ్రీ కె యం. రాములు, శ్రీ పి వి. రామచంద్రారెడ్డి, శ్రీ యన్. శ్రీనివాసయ్య, శ్రీ యన్. శ్రీనివాసరావు, శ్రీ దివాకరరెడ్డి తాలూకా కౌన్సిలర్, శ్రీ కె యం. రాములు. (2 దేవరయాంజాల్. కార్యదర్శి: శ్రీ వెంకట్రామారావు, ట్రెజరర్: శ్రీ శ్యామ్ సింగ్ సభ్యులు: శ్రీ సి. రామమోహన్‌రెడ్డి, శ్రీ శ్రీనివాసరావు, శ్రీ సీతారాం, శ్రీ వెంకటరావు, శ్రీ భగవంతరావు, తాలూకా కౌన్సిలర్ శ్రీ సి. రామమోహనరెడ్డి (3)దుండుగల్ కార్యదర్శి శ్రీ పి. వి. వెంకటేశం, ట్రెజరర్: శ్రీ వి నరసింహారావు, సభ్యులు: శ్రీ యం. నరసింహారావు, శ్రీ జగన్నాథం, శ్రీ జి. రామచంద్రయ్య, మహమ్మద్ అబ్దుల్ హాదీ, శ్రీ రాజనాయమణి తాలూకా కౌన్సిలర్లు: శ్రీయుతులు నరసింహారావు, వెంకటరెడ్డి [4] ఉద్దెమర్రి: కార్యదర్శి యన్. గోవిందరావు, ట్రెజరర్: వెంకటనరసయ్య. సభ్యులు:లక్ష్మారెడ్డి సత్తయ్య, జమాలుద్దీన్, ఆదవయ్య, కొండలరెడ్డిగారలు.

దూలపల్లి, పోచంపల్లి, తుర్కపల్లి, తూముకుంట, ముప్పిరాజాపూరు, పూడూరు గ్రామములకు. కార్యదర్శి శ్రీయుతులు ఐ రామారావు ట్రెజరర్, పి.వి. తిరుపతి సభ్యులు: శ్రీ వంతరావు, అంజయ్య ఈశ్వరయ్య, లాజరస్, ప్రకాశరావు, తాలూకా కౌన్సిలర్: ఆంజయ్య లాల్‌గడి, మమీర్‌పేట, బోయిన్‌పేట్, శంపల్లోల్, తురకపల్లి, కొత్తూరు, జగ్గన్నగూడెం గ్రామములకు కార్యదర్శి బి. శంకరరావు, ట్రెజరర్: డి అనంతరాములు. సభ్యులు సి. హెచ్. రామకృష్ణదాసు, యస్. కాంతయ్య, యల్. శ్రీరాములు. బి. కె. మల్లేశ్, శ్రీ సి. ఉమాకాంతం. తా. కౌన్సిలర్: సి-హెచ్- రామకృష్ణదాస్‌గార్లు-

వర్కింగ్ కమిటీ తీర్మానంపై నంబూద్రిపాద్ విమర్శ

సక్రమంగా లేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్

వైరా, సెప్టెం 24

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌కు ఒక టెలిగ్రాం యిస్తూ కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానాన్ని విమర్శించడం అక్రమమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యక్తులకు, వారి ఆస్తులకు రక్షణ కల్పించ లేకపోయిన ఉదాహరణల్ని ఆ తీర్మానం పేర్కొన్నది.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఆ పరిస్థితి పట్ల తన ఆందోళనను వ్యక్తపరిచిందే గాని ఎటి చర్యనూ తీసుకోమని కోరలేదని ఆయనన్నారు.

కలకత్తాలోని అంధుల జ్యోతి సంస్థలో అంధుల విద్యాభ్యాసానికి సరికొత్త ఏర్పాట్లు చేయబడినవి. ఒక అంధుడు టైపు చేయడాన్ని యీ చిత్రంలో చూడవచ్చు.

అపూర్వమైన కొత్తరకం కళ్ళజోళ్ళు

మాస్కో, సెప్టెం 24

సోవియట్ దేశంలోని గెల్మ్‌గోల్ట్సు నేత్ర వ్యాధుల పరిశోధనా సంస్థలో ఒక కొత్తరకం కళ్ళజోళ్ళు కనిపెట్టబడింది. ఇవి గాజుతో చేయబడిన చిన్నడిప్పల వలె వుండి కనుగ్రుడ్డుకు అంటుకుని వుంటాయి. వీటివల్ల అసౌకర్యమేమీ వుండదు. పార్టుసైట్, లాంగ్ సైటు, ఏస్టిగ్మాటిజమ్ వ్యాధులకు వీటిని వుపయోగించవచ్చును.

మామూలు కళ్ళజోడు దృష్టి నిసరిదిద్దలేక పోయినప్పుడు వీటిని వుపయోగించవలసి వస్తుంది. ఇవి క్రీడాకారులకు ఆటలాడేటప్పుడు చాలా వీలుగా వుంటాయి. ఉదాహరణకు, కళ్ళజోడు పెట్టుకోవడం మూలాన నాటకాల్లో వేషాలు వెయ్యడానికి వీలులేక పోయిన ఒక నటీమణి యీ కొత్త అద్దాలు పెట్టుకోవడంవల్ల మళ్ళీ తనవృత్తి చేసుకోగలుగుతున్నది అలాగే ఒక ఫ్యాక్టరీలో ఆర్ద్రవాతావరణంలో పనిచేస్తున్న ఒక ఇంజినీరు తన మామూలు కళ్ళద్దాలను నిముష నిముషానికీ తుడుచుకోవలసి వచ్చేది అతనికి కొత్తఅద్దాలు ఎంతో హాయిగా వున్నాయి.

ఈ ప్రపంచంలో ఒక నేత్రద్వయాన్ని పోలిన కళ్ళజత యింకొకటి వుండదు కాబట్టి వాటిని రోగి కళ్ళకు ప్రత్యేకంగా తయారు చేయవలసి వుంటుంది.

ఇంకొక రకం కళ్ళ అద్దాలు కేవలం నల్లగుడ్డుమీద మాత్రమే వుంటాయి అంటే కనుగ్రుడ్డు అంతటినీ ఆవరించి వుండవు. అవి కంటిని నిత్యం కడిగే నీటిలో తేలుతూ కనుగ్రుడ్డుతో బాటు కదులుతూ వుంటాయి.

లోకసభలో రెండు వాయిదాతీర్మానాలు

స్పీకర్ అయ్యంగారిచే త్రోసివేత

న్యూఢిల్లీ సెప్టెం 24

ఆహార సమస్యా పరిష్కారానికి ప్రధానమంత్రి జాతీయ విధానాన్ని సూచించినా యు పి. ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ తదనుగుణంగా ప్రతిపక్షాలతో పరిష్కారానికి రావడానికి నిరాకరించడం వలన ఏర్పడిన పరిస్థితిని చర్చించడానికి శ్రీమతి రేణు చక్రవర్తి (కమ్యూ). శ్రీ ఎస్.ఎం. బెనర్జీ (స్వ) తెచ్చిన రెండు వాయిదా తీర్మానాలను నేడులోకసభలో స్పీకర్ శ్రీ అనంత శయనం అయ్యంగార్ నిరాకరించారు.

ప్రధాని నెహ్రూ ఆహారసమస్యకు జాతీయ దృక్పథం అవసరమన్నారనీ అన్ని పార్టీలూ ఆయన పిలుపునందుకొని పార్లమెంటరీ కమిటీలో పనిచేయడానికి ముందుకు వచ్చినవనీ శ్రీమతి రేణుచక్రవర్తి అన్నారు అలాంటి పరిస్థితిలో డా॥ సంపూర్ణానంద్ తన రాష్ట్రంలో పరిష్కారం జరగకుండా చేస్తున్నారు. అది ప్రధాని పేర్కొన్న విధానానికి విరుద్ధమైనది

స్పీకర్ సమాధానం చెబుతూ ఉత్తరప్రదేశ్‌లో ఆందోళన విరమించబడితేగాని ప్రతిపక్షాలతో పరిష్కారానికి రావడానికి తాను సిద్ధపడనని అన్నారనీ, పార్లమెంటుకు యీ విషయమై యెట్టి అధికారమూ లేదనీ అన్నారు

— —

1958 సెప్టెంబరు 27న సెలవు

హైదరాబాద్, సెప్టెం 24

రాష్ట్ర ప్రభుత్వపు కార్యాలయాలకు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సు చట్టం కింద నూకూడా మిలాదుల్‌నబీ సందర్భంగా 26-9-58కి బదులు 27-9-58న సెలవు వుండగలదు. ఇది వరకు సెలవుగా ప్రకటింపబడిన 26 9-58న కార్యాలయాలు పని చేస్తాయి.

వార్తాచర్చలు విఫలిస్తే-?

ఫార్మోజా సమస్యను అమెరికా యూనోకు నివేదిస్తుందటు; ప్రజాచైనాకు ఏమీ హెచ్చరిక చేయబడలేదని కూడా వివరణ

వాషింగ్‌టన్, సెప్టెం 24

ఫార్మోజా జలసంధి ప్రాంతంలోని చైనాతీరదీవులగు క్విమోయి, మట్సూల వ్యవహారంలో అమెరికా విధానం యిప్పటికీ నిర్దిష్టంగానూ విజ్ఞతా పూర్వకంగానూ ఉన్నట్లు నేడు అమెరికా అధికారవర్గాలవారు తెలియజేశారు.

వార్సాలో సాగుతున్న అమెరికా చైనా రాయబారస్థాయి చర్చలలో నిన్న అమెరికా కమ్యూనిస్టుచైనాకు ఒక హెచ్చరికచేసినట్లు వెల్వడినవార్తలను యీ అధికారులు నిరాకరించారు నిన్న ఫార్మోజా అధికారులు కూడా ఈ వార్తలను నిరాకరించి ఉన్నారు.

కమ్యూనిస్టుచైనా క్విమోయ్, మట్సూదీవులపైన శతఘ్నికాల్పులను విరమింపకపోతే జాతీయ చైనావిమానాలను పంపి చైనా ప్రధాన భూభాగము మీద బాంబులు కురిపించ తేస్తామనీ అవసరమైతే జాతీయ చైనావిమానాలకు మా విమానాల్ని అండగా పంపిస్తామనీ అమెరికా కమ్యూనిస్టు చైనాకు వార్సా చర్చల సందర్భంగా హెచ్చరికచేసినట్లు నిన్న ఒక వార్త వెల్వడింది.

ఈ వార్తను అమెరికా అధికారులు బలపరచలేదుగాని ఫార్మోజా సమస్య తీవ్రతర మయినప్పటినుండి మాత్రం అమెరికా, జాతీయ చైనాలు చాలా నిగ్రహంతో ప్రవర్తిస్తున్నవనీ యెన్నిసార్లు కమ్యూనిస్టుచైనా రెచ్చగొడుతున్నప్పటికీ యేమీ ఆగ్రహావిష్టం కాకుండా ఉన్నాయనీ వాషింగ్‌టన్ అధికారవర్గాలన్నాయి.

ఒకవేళ వార్తాచర్చలు విఫలించే పక్షంలో అమెరికా ఫార్మోజా సమస్యను ఐక్యరాజ్య సమితికి నివేదించగలదని కూడా అధికారవర్గాలు నేడు సూచించాయి. అయినా వార్సా చర్చలు సాగిపోగలవనే అమెరికా భావిస్తున్నట్లు తెలుపబడింది

(యు-పి-ఐ)

మందలించిన వారిని కొట్టే వారకాంత!

హైదరాబాద్, సెప్టెం 24

చార్మినార్ సమీపానగల సోమనాథ్ దేవాలయ సమీపంలోని ప్రజలు రైల్‌బజార్ పోలీసు స్టేషన్ సబిన్‌స్పెక్టర్‌కు ఒక దరఖాస్తును పంపుతూ ఆ ప్రాంతంలో భక్తను విడిచిపెట్టిన ఒక హరిజన స్త్రీ తాను వ్యభిచార జీవితాన్ని గడపడమే గాక ఆ ప్రాంతంలోనూ, యితర ప్రాంతాలలోనూగల యువతులను మాయచేసి యీ వృత్తిలోనికి దించి ఆ ప్రాంత సాంఘిక వాతావరణాన్ని కలుషితం చేస్తున్నదని పేర్కొన్నారు. ఎవరైనా ఆమెను మందలిస్తే నానా తిట్లూ తిట్టడమేగాక మగవాళ్ళను కూడకొడుతుందట పోలీసు కానిస్టేబిల్స్‌కు ఆమె లంచం పెట్టడంవలన వారేమీ చేయడంలేదని కూడ ఆ ప్రాంతవాసులు పలువురు సంతకాలుపెట్టిన ఆ దరఖాస్తులో పేర్కొనబడింది

— —

బ్రిటిష్ అణ్వస్త్ర ప్రయోగం

లండన్, సెప్టెం 24

పసిఫిక్కు సముద్రంలో క్రిస్టమస్ దీవిలో నిన్న బ్రిటిష్ ప్రభుత్వం ఒక అణ్వస్త్రప్రయోగాన్ని పలిపివట్లు బ్రిటిష్‌పత్రికాలు ప్రకటన చేసింది

సోమయాజులపల్లిలో కమ్యూనిటీహాలు

డిప్యూటీ డెవలప్మెంట్ కమీషనర్‌చే ప్రారంభోత్సవము

హైదరాబాద్, సెప్టెంబరు 24

కర్నూలుకు 21 మైళ్ళ దూరంలో గల సోమయాజులపల్లిలో సెప్టెంబరు 18 వ తేదీన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ డెవలప్మెంట్ కమీషనర్ శ్రీ కుంజ బెహారీలాల్, ఐ.ఎ.యస్. ప్రాథమిక పాఠశాలకు ప్రారంభోత్సవము చేస్తూ గ్రామీణ ప్రజల సాంఘిక ఆర్థిక స్థితిగతులను అభివృద్ధి చేయటానికి ముఖ్యంగా సమాజ వికాస కార్యక్రమం ఉద్దేశించబడిందని పేర్కొన్నారు. వనరులు తక్కువగా వున్నా ప్రభుత్వం యీ కార్యక్రమం అమలు పరచటానికి శరవేగంతో ముందుకు పోతూనే వుంది ప్రజలు కూడా తమ బాధ్యతలను గురించి, వివిధపథకాలను అమలు పరచుటకు మనస్ఫూర్తిగా తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ బి. యస్. డిటియా, ఐ.ఎ.యస్. అధ్యక్షత వహించారు. ఈ పాఠశాల భవనం రు 6400 ల ఖర్చుతో నిర్మాణమైంది. యిందులో గ్రామ ప్రజలు రు. 3400 లు విరాళంగా యిచ్చారు ఈ గ్రామం కర్నూలు కమ్యూనిటీ డెవలప్మెంటు బ్లాకులోనిది, పాఠశాలకు శ్రీహంద్రి చిన్న రంగయ్యగారు 20 సెంట్లభూమివిరాళంగాయిచ్చారు.

కంచుపల్లిలో

డిప్యూటీ డెవలప్మెంటు కమీషనర్ అనంతరంకంచుపల్లిగ్రామానికివెళ్లారు. యిది గిద్దలూరు కమ్యూనిటీ డెవలప్ మెంటు బ్లాకులో ఆదర్శ గ్రామము. ఇక్కడ స్థానికాభివృద్ధి కార్యక్రమం క్రింద రు. 4800 ఖర్చుతో నిర్మించిన కమ్యూనిటీహాలుకూ శ్రీ బెహారీలాల్ గారు ప్రారంభోత్సవం చేశారు దీని ఖర్చులో ప్రభుత్వం రు. 1600 లు, కంచుపల్లి పంచాయితీ రు 600 లు, మిగిలినది గ్రామ ప్రజలు భరించారు శాసనమండలి సభ్యుడు శ్రీ డి.పాండురంగారెడ్డి అధ్యక్షతవహించారు. ప్రతి కుటుంబానికి ఒక ప్రణాళిక, అనే ఆదర్శాన్ని కంచుపల్లిలో అమలు పరచిన ప్రభుత్వాన్ని రెడ్డిగారు అభినందించారు.

— —

రేడియో తరంగాలతో మెదడులోని రక్త నాళాల పరిశీలన

మాస్కో, సెప్టెం 24

లిట్వియన్ శాస్త్ర విజ్ఞానపరిషత్తుకు చెందిన వైద్య పరిశోధనా సంస్థలో ప్రొఫెసర్ పి. పెర్లీ, ఎమ్ కొరోవలో వారనేయిద్దరు శాస్త్రజ్ఞులు రేడియోతరంగాలసాయంతో మెదడులోని రక్తనాళాల స్థితిని తెలుసుకునే కొత్తపద్ధతిని కనిపెట్టారు. 200 కిలో సైకిల్ విద్యుత్ ఉత్పాదక యంత్రానికి తగిలించబడిన రెండు ఎలక్ట్రోడులను రోగి తల కిరువైపుల పెడతారు. రేడియో తరంగాలు మెదడులోకి పంపబడతాయి. అక్కడ యీ తరంగాలకు తగిలే ప్రతిఘటన ఒక ఆసిలోగ్రాఫ్‌మీద రికార్డు చేయబడుతుంది. ఈ గ్రాఫ్ సహాయంతో మెదడులోని రక్తనాళాల స్థితినీ, రక్తప్రసారం గురించీ తెలుసుకోవచ్చును.

రక్తనాళాలలో నెత్తురు గడ్డకట్టడం, రక్తపోటు తదితర వ్యాధులను సరిగ్గా కనిపెట్టడానికీ, బాగా చికిత్స చేయడానికీ, మెదడులోనిరక్తనాళాల పరిస్థితినీ, రక్తప్రసారం పరిస్థితినీ తెలుసుకోవడంఅవసరం. ఇప్పటివరకూ వీటిని కణతలరక్తనాళాలవు నెత్తురువొత్తిడినీ, కనుగుడ్డు రక్తనాళాల పరిస్థితినీ, చెవిలోనిచర్మపు ఉష్ణోగ్రతనూచూసి నిర్ణయిస్తున్నారు.

రేడియోతరంగాలతో మెదడులోని రక్తనాళాల స్థితిని తెలుసుకునే యీ కొత్తపద్ధతి వైద్యశాస్త్రంలో అత్యంత ముఖ్యమైన ఒక నూతన విజయం.

పులి నోరు కండ విడిపించిన జూ అటెండెంట్లు

పబ్లిక్ గాలరీస్‌లో పిచ్చివాని పులిబోను ప్రవేశం

హైదరాబాద్, సెప్టెం 24

ఈ ఉదయం పబ్లిక్ గాలరీస్‌ను చూడవచ్చిన ఒక వ్యక్తి నెమ్మదిగా పులి ఉన్న బోనులోనికి జొరబడి ప్రేక్షకులు పోగొట్టుకోనుండగా జూ అటెండెంట్లుగాఉన్న పోచయ్య, మల్లయ్య, బురన్‌ఖాన్ అనువారు అతనిని నెమ్మదిగా బయటికి తెప్పించి బహిరించారు. ఆ వ్యక్తికి మనస్తిమితంలేదని తెలుస్తున్నది.

ఆవ్యక్తి తన సోదరునితో పాటు పబ్లిక్ గాలరీస్‌కువచ్చిపదోమతగ్రంథం చదువుతూ తిరుగుతున్నాడట. కొంతసేపు గడిచిన తర్వాత అకస్మాత్తుగా పులిబోనులుండిన ఆవరణచుట్టుఉన్న ఇనుప కటకటాలను దూకి ఆ ఆవరణలోగల చిన్నబోనులో పడి లేచి ఆ వ్యక్తి బోనులోకి నడిచివెళ్ళాడు నిద్రిస్తున్న పులిలేచి బలంగా ప్రొద్దుటబోను బాగుచేయడానికి వచ్చే అటెండెంటు అని భావించి కాబోలు మామూలుగా గర్జిస్తూ పడుకొంది. యిదిఅసలు అటెండెంట్లు విన్నారు. వారు వచ్చి శక్తిమంతమయిన సిరెంజి తీసుకొని పులికండ్లలోకి నీళ్ళుచిమ్మారు దానితో పులి బయటి ఆవరణలోకి పారిపోయింది. అప్పుడు వెనుకద్వారం మూసి అటెండెంట్లు బోనులో ప్రవేశించి అవ్యక్తిని బయటకు తెచ్చారు. కొద్దిపాటి పంజాదెబ్బలుతప్ప అవ్యక్తికి ఎక్కువ గాయాలేమీ తగులలేదు

ఆ వ్యక్తి ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పబడినాడు.

(ఎ-ఎన్-ఎస్)

ఇంటి పైకప్పుకూలి ఇద్దరు స్త్రీల మృతి

కలకత్తా, సెప్టెం 24

ఇక్కడి వ్యవసాయ జ్యూట్ పరిశోధనా సంస్థ మొదటి అంతస్థుపైకప్పు కొంత కూలిపడగా యిద్దరు స్త్రీలు చనిపోవడం. మరో కూలీ తీవ్రంగా గాయపడటం జరిగింది. ఆ సమయంలో భవనానికి కొన్ని మరమ్మతులు జరుగుతున్నవి.

పోలీసులు వెంటనేవచ్చి యిద్దరిని అరెస్టుచేశారు.

ఇండొనీషియాకు ఉక్కుఫ్యాక్టరీలు

జకార్తా, సెప్టెం 24

ఇండొనీషియాలో రెండు ఉక్కుకర్మాగారాల స్థాపనకు రష్యాతో ఇండొనీషియా ప్రభుత్వం సంప్రదిస్తున్నది

— —

చైనాలో అధికోత్పత్తి

1958 లో సాధించబడిన వైనం

పెకింగ్, సెప్టెం 24

కమ్యూనిస్టుచైనా 1958 లో తిండిగింజల పంటను 90 శాతం అధికముగా సాధించినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించినది.

పంట 35 కోట్ల టన్నుల వరకూ ఉంటుందనీ చైనా ప్రజలు 60 కోట్ల మందికి ఒక్కొక్కరికీ ఏడాదికి 500 కిలోగ్రాముల ధాన్యం సమకూర్చబడుతుందని ఆ వార్తాసంస్థ పేర్కొన్నది. చైనా రైతులు ఉత్సాహంతో కృషిచేయడం, యాంత్రిక సేద్యము యీ విజయానికి కారణాలని పేర్కొనబడింది.

నేటిధరలు

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, సెప్టెంబరు 24

20- శేర్లు పల్లాలక్కంటికి		
కొడ్డుబియ్యం	58-0-0	58-0-0
సంబర్లు కొ॥	57-0-0	60-8-0
పాంబర్లు కొ॥	65-8-0	69-8-0
గారలు	33-0-0	40-0-0
వరంగల్ సాం॥పా	68-0-0	71-8-0
కందులు పెద్దవి	62-0-0	65-0-0
కందులు చిన్నవి	50-0-0	55-0-0
మినుములు		50-0-0
పెసగలు	56-0-0	57-8-0
శెల్లం	48-0-0	52-0-0
పెసర్లు కొ॥	50-8-0	53-0-0
శెల్లజొన్నలు	41-8-0	42-8-0
పచ్చజొన్నలు	89-0-0	89-8-0
మిరపకాయలు	160-0-0	220-0-0
నువ్వు	57-0-0	58-0-0
పల్లిగడ్డ కొ॥	18-0-0	26-4-0
వింతపండు కొ॥	55-0-0	67-0-0
పల్లపులువులు	60-8-0	64-4-0
పల్లినువ్వులు	100-0-0	110-0-0
సద్దలు		
బోధన్ శక్కర (సం॥18)		105-8-0
పెద్దకందిపప్పు	81-0-0	85-0-0
చిన్నకందిపప్పు	75-0-0	82-0-0
పెసగపప్పు		69-0-0
పెసరపప్పు		85-0-0
మినుపపప్పు	70-0-0	71-0-0
లంకపిండి		73-0-0
ఆముదాలు	65-0-0	65-12-0
12 శేర్ల మణుగు		
ఆల్లం	7-0-0	8-0-0
వెల్లిగడ్డ	10-8-0	12-8-0
పల్కు నూనె	17-14-0	18-0-0
ఆముగడ్డలు		5-0-0

పై ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుతో వచ్చును.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.
సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైదరాబాదు.	సెప్టెంబరు 20
బంగారం	107-4-0
ఆశోక్	107-12-0
సవరణ	71-8-0
వెండి 100 తు.కి॥	185-8-0
చిల్లర	1-14-0

ఏలూరు మున్సిపల్ కౌన్సిల్

కాంగ్రెస్ అభ్యర్థి యెన్నిక

ఏలూరు, సెప్టెం 24

ఏలూరు మున్సిపల్ కౌన్సిల్‌కు జరిగిన ఉపఎన్నికలో సామర్ల హరిశ్చంద్రుడు (కాం) ఎన్నికయినారు. వీరితో పోటీచేసిన చంద్రపాటి వెంకటసుబ్బారావు వెయ్యికిపైగా ఓట్ల మార్జిన్‌తో ఓడిపోయినారు.

మెడికల్ క్లినిక్ పేరుతో వ్యభిచారగృహం?

యజమానురాలి అరెస్టు

బొంబాయి, సెప్టెం 24

మెడికల్ క్లినిక్ పేరుతో వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తుందనే అభియోగంపై హాకీ కోర్టులోని శ్రీమతి మార్టిన్ అనే ఆమెను పోలీసులు అరెస్టుచేశారు

ఆమె 1959 నుండి యీ గృహాన్ని నిర్వహిస్తున్నదనీ వ్యభిచార నిరోధ చట్టంక్రింద బొంబాయి స్పెషల్ పోలీసు ఉన్నతాధికారి సి.ఐ.సి. లు ఆ యింటిపై దాడిచేసి శ్రీమతి మార్టిన్‌ను అరెస్టుచేశారు

— —

మంత్రులు తమ పిల్లల్ని బేసిక్ పాఠశాలకు పంపుతారా?

లోకసభలో ఒకసభ్యుని ప్రశ్న

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24

మంత్రులు, ఆఫీసర్లు తమ పిల్లల్ని బేసిక్ పాఠశాలలకు పంపుతున్నారా? అని నేడు లోకసభలో శ్రీ సింహాసన సింగు విద్యామంత్రి డా॥ శ్రీ మాలిని ప్రశ్నించారు.

స్పీకరు: మంత్రుల్ని గురించి వ్యక్తిగతంగా ఎట్టి ప్రశ్నా వేయరాదు.

రాజ్యాంగాన్ననుసరించి ప్రజలు తమ పిల్లల్ని ఏ పాఠశాలకైనా పంపించే స్వేచ్ఛను కల్గిస్తుంటారని డా॥ శ్రీ మాలి అన్నారు.

రోజుకు పదినిముషాలపాటు అన్ని విద్యాసంస్థలలోనూ క్రమశిక్షణ, సత్ప్రవర్తన అమలు జరపాలనే కేంద్ర సూచనను అస్సాం ప్రభుత్వం అమలు జరపిందని శ్రీ డి-సి- శర్మ ప్రశ్నకు డా॥ శ్రీ మాలి జవాబిచ్చారు. ఈ విషయమై తాము విద్యాసంస్థకు ఉత్తర్వులు చేయలేదని పంజాబ్ మైసూరు, ఒరిస్సా, మద్రాసు, కేరళ, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లు జవాబులిచ్చినట్లు అయనన్నారు. అయితే రాష్ట్రంలోని అన్ని పాఠశాలలూ అలా చేస్తున్నవని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర్కొన్నది. ఇతర ప్రభుత్వాలు యింకా జవాబులివ్వలేదు.

ప్రకటన

అందరికీ తెలియజేయడము యేమంటే నర్సాపురము తాలూకా, చిప్పలతుర్తి రేజి, చౌనీనాబ్లాక్, రక్బా 105 ఎకరాలు మరియు రాపగడ్డి వగైరాల హక్కాజు మంగళవారము 30-9-1958 వ తేదీన, మెదక్‌లో జరుపబడును. వివరాలు డివిజన్ ఆఫీసులో తెలుసుకోగలరు

డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
మెదక్.

నేటిరాత్రి నేటిరాత్రి

అరుణా ఫిల్మ్స్‌వారి

బొమ్మలపెండ్లి

తా॥ జమున, శివాజీగణేష్ మరియు యస్. వి. రంగారావు.

షీష్ మహల్ అమీర్‌పేట్.

(Trupix)

నేడు 6.0 & 8-30 గం॥

పక్షిరాజావారి

అగ్గిరాముడు తెలుగు

తా॥ ఎన్. టి. రామారావు, భానుమతి, రేలంగి.

ప్రభాత్ - హైద్రాబాద్.

(BAHAR)

రేపు 2-30 గం॥ నుండి గొప్ప విడుదల

పూర్వము జంటనగరములలో శతదినోత్సవము జరుపుకొన్న ఉత్తమ చిత్రము.

శోభనాచల **"కిలుగు జ్ఞాం"** (తెలుగు)

తారలు: నాగేశ్వరరావు, అంజలి, కన్నాంబ, రేలంగి తదితరులు

మినర్వా - సికింద్రాబాద్.

రేపు ఆటలు: 2-30, 6-30, 9-30 గం॥

(CIMA)

శుభవార్త

రామ్ డ్రెసెస్

అందము, ఆకర్షణ, మన్నికతో తగిన ధరలకు లభించును.

దసరా & దీపావళికి

ప్రత్యేక నూతన స్టాకు వచ్చినది.

రెడిమేడ్ దుస్తుల వ్యాపారులకు సుహృత్తరావకాశము.

మంచి హోల్‌సేల్ రేట్లు ఇవ్వబడును.

సంప్రదించండి :-
ఎస్. బి. రామ్ అండ్ సన్స్
రెడిమేడ్ దుస్తుల, తయారుచేయువారు & డీలర్లు.
టుబాకోబజార్, సికింద్రాబాద్.
ఫోన్: 6951.

A A)

ప్రకటన

మచిలీపట్టణం సబ్‌కోర్టులో

U. P. No. 48 Of 1958

పిటిషనరు :- గణిట రేషయ్య
రెస్పాండెంటు :- గణిట రేషమాంబ

పిటిషనరు ప్రకారమున సికింద్రాబాదు కాపురస్థులు వేదుల నరసింహశాస్త్రిగారి కుమార్తె రేషమాంబమీద Disolution Of Marriage by decree Of Divorce నిమిత్తము దాఖలు చేసిన పిటిషనుమీద ది 10-10-58 తేదికి రెస్పాండెంటు నోటీసుకు వాయిదా చేయబడినది. వాయిదా లోపల 10 గంటలకు రెస్పాండెంటు హాజరై ఆక్షేపణ లున్నచో తగిన తెలుపుకొనవలెను

గూడూరు బి. రామప్రసాదరావు

పిటిషనరు తరఫు అడ్వకేటు.

Edited Printed and Published by NarothamReddy M A for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad (A. P.)